పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136


# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక


రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136



కరీంనగర్ సంపుటి:11 సంచిక:322 గురువారం 24-08-2026 ఎడిటర్: కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు:04 వెల:04


## రూ.5వేల కోట్ల విలువైన భూములను
# గీతం పేరుతో కబ్జా చేస్తున్నారు.

### చంద్రబాబు వచ్చాకే తాగునీటి సమస్య: వైఎస్ జగన్

- డిజిటల్ డైరీలో నమోదు నమోదు చేయండి
- గ్రేటర్ విశాఖపట్నం నేతలతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు.
- దీనిలో పార్టీ సీనియర్ నేతలు బొత్స, కేకే రాజు, గుడివాడ అమర్నాథ్, సహా పలువురు నేతలు పాల్గొన్నారు.
- పార్టీ అభివృద్ధి, స్థానిక సమస్యలు సహా పలు అంశాలపై చర్చించారు.



తాడేపల్లి : గ్రేటర్ విశాఖపట్నం నేతలతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు. దీనిలో పార్టీ సీనియర్ నేతలు బొత్స, కేకే రాజు, గుడివాడ అమర్నాథ్, సహా పలువురు నేతలు పాల్గొన్నారు. మిగతా 2లో

## దేశంలో 1980 ఫోటో ట్రెండ్.. రాష్టంలో 1980ల నాటి పరిస్థితులు



రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది: జూరాల నీటి విడుదలపై కేటీఆర్

జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం

పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్

రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య

జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. మిగతా 2లో

## అక్టోబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు..
# కూటమి క్లీన్ స్వీప్ చేయాలి

### ఉపాధ్యాయులపై దాడి చేసిన వారు పరారయ్యారు

- స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్న లోకేశ్
- ఎన్నికలు జరగవనే అపోహలు ఎవరికీ వద్దని వ్యాఖ్య
- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.



ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో పలువురు మంత్రులతో నిర్వహించిన ప్రత్యేక బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో

## బీజేపీలో కీలక మార్పులు.. ఏపీ, తెలంగాణకు కొత్త ఇన్‌చార్జిలు



- బీజేపీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక మార్పులు చేసింది.
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలు, కో-ఇన్‌చార్జిలను నియమించింది. ఏపీ బీజేపీ ఇన్‌చార్జిగా డాక్టర్ అరవింద్ భదౌరియాను, కో-ఇన్‌చార్జిగా శ్రీమతి వనతి శ్రీనివాసన్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది.

బీజేపీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక మార్పులు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలు, కో-ఇన్‌చార్జిలను నియమించింది. ఏపీ బీజేపీ ఇన్‌చార్జిగా మిగతా 2లో

## మైహోమ్ సహా పలు పారిశ్రామిక
# సంస్థలకు ప్రోత్సాహకాలు

- 2027లోగా హంద్రీనీవా పనులు పూర్తవ్వాలి
- రాయలసీమకు లక్ష కోట్ల వరం.. అక్టోబర్ 2న హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో ఆరు జిల్లాల్లో ప్రాజెక్టు అమలు
- నిర్మలా సీతారామన్‌తో కలిసి ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రిలయన్స్ ఏర్పాటు చేయనున్న అగ్రికల్చర్ స్కూల్‌కు కూడా అంకురార్పణ
- వరుస కార్యక్రమాలతో ఐదు రోజుల పాటు సీఎం చంద్రబాబు బిజీ బిజీ



ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి, భారీ పెట్టుబడుల ఆకర్షణ, స్థానిక యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది.రాజధాని అమరావతి నిర్మాణంలో భూములిచ్చిన ఎల్‌పీఎస్ రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనలను సవరించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల స్థాపనకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంది. మిగతా 2లో

## 'కష్టంలో ఉన్న ప్రతీ ఒక్కరి వద్ద జగన్ మనిషి ఉండాలి'



- స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని నాని విజ్ఞప్తి చేశారు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నుంచి ఎవరిని నిలబెట్టినా వారికి అండగా నిలవాలన్నారు.

కృష్ణా జిల్లా: స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని నాని విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో

# ఇరాన్‌ను నాశనం చేసేయాలా?'

- ఐరాస వేదికగా ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- ఒప్పందం లేకుంటే నాశనం చేస్తామంటూ వ్యాఖ్య
- ఎన్నికల తర్వాత డీల్ కుదురుతుందని అంచనా
- ఇరాన్‌ను ఆర్థికంగా ఒంటరి చేయాలని పిలుపు
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపైనా కీలక వ్యాఖ్యలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర హెచ్చరికలు చేశారు. తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేసే అవకాశం మిగతా 2లో

# 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం'

- 'సర్' వివాదం నేపథ్యంలో ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- 'ఓటు చోరీ' రాజ్యాంగంపై దాడి అని వ్యాఖ్య
- ఇద్దరు ఈసీల అభ్యంతరాలపై మీడియాలో కథనం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
- 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తమైనట్లు కథనం



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై వివాదం కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. మిగతా 2లో

## మొదటి విడతగా 24 వేల మంది
# పేదలకు పట్టాల పంపిణి



- ఎవరైతే పేదవారు ఉన్నారో వారికి 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా పట్టాలు మంజూరు చేస్తున్నామని విజయవాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని తెలిపారు.
- 24,042 మంది పేదవారిని గుర్తించామన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన సీఎం చంద్రబాబు నేతృత్వంలోఈ పట్టాలను పేదలకు అందిస్తామని పేర్కొన్నారు.
- విజయవాడ వాసులకు దసరా, దీపావళి పండగ ముందే వస్తుందని అన్నారు.

ఎవరైతే పేదవారు ఉన్నారో వారికి 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా పట్టాలు మంజూరు చేస్తున్నామని విజయ వాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని తెలిపారు. 24,042 మంది పేదవారిని గుర్తించామన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఈ పట్టాలను పేదలకు మిగతా 2లో

## తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..
# రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

- కృష్ణా జలాల విడుదలపై కర్ణాటక సీఎంకు థ్యాంక్స్ చెప్పిన సీఎం రేవంత్
- ది పారడైజ్' ప్రీమియర్ వేళ హీరో నాని విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన
- సీఎస్‌తో ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశం
- అక్టోబర్ జీతంతో మొదటి డీఏ చెల్లింపు
- ఉగాది సందర్భంగా రెండో డీఏ విడుదల
- చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలు
- పీఆర్సీపై ఇంకా నిర్ణయం ప్రకటించని ప్రభుత్వం
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు తీపి కబురు చెప్పింది.
- చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.
- ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు.



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు తీపి కబురు చెప్పింది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. ఉద్యోగుల డిమాండ్లపై చర్చించిన అనంతరం రెండు డీఏలకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ప్రభుత్వం ఆమోదించిన రెండు డీఏల్లో మొదటిదాన్ని అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనుంది. దీంతో చాలాకాలంగా డీఏ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఊరట లభించనుంది.రెండో డీఏను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో రెండు విడతల్లో ఉద్యోగులకు డీఏ ప్రయోజనం అందనుంది. అయితే డీఏలపై నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. ఉద్యోగులు కోరుతున్న పీఆర్సీపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.ఉద్యోగ సంఘాలు మిగతా 2లో

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పసికందుల మరణాలు



- ఆదిలాబాద్ రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ వార్డులో చోటుచేసుకున్న షార్ట్‌సర్క్యూట్ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.
- ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు శిశువులు మృతి చెందగా.. తాజాగా మరో ఇద్దరు శిశువులు మృతి చెందినట్లు తెలుస్తోంది.

ఆదిలాబాద్ రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ వార్డులో చోటుచేసుకున్న షార్ట్‌సర్క్యూట్ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు శిశువులు మృతి చెందగా.. తాజాగా మరో ఇద్దరు శిశువులు మృతి చెందినట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య ఐదుకు చేరినట్లు సమాచారం. మృతుల్లో దుబ్బగూడ, లింగాపూర్‌కు చెందిన శిశువులు ఉన్నట్లు తెలిసింది.ప్రమాదం అనంతరం పొగ పీల్చిన పలువురు శిశువులను మిగతా 2లో

# వేలం పాటలో 10 వేలకు కలశము కైవసం చేసుకున్న భక్తుడు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : ఓదెల మండలంలోని బాయమ్మ పల్లి గ్రామంలో భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి గణపతి నవరాత్రి ఉత్సవం లో భాగంగా గణపతి వద్ద తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు చేసిన కలశము వేలంపాట లో గ్రామానికి చెందిన కావటి భాగ్యలక్ష్మి రాజు యాదవ్ పదివేల 16 రూపాయలు కావటి భాగ్యలక్ష్మి రాజు యాదవ్ వేలం పాటలో కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ , ఉపసర్పంచ్ , మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న ను దర్శించుకున్న రాష్ట్ర మున్నూరు కాపు చైర్మన్ శ్రీరామ్ చక్రవర్తి






**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి బుధవారం స్వామివారిని దర్శించుకున్నారు . ఆలయ ప్రధాన అర్చకులు ధూపం వీరభద్రయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి స్వామి వారి ప్రతిమ ను అందజేశారు వీరిని ముందుగా గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఆలయంలోకి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# గోరక్షణే మానవాళికి శ్రీరామరక్ష..!

### గో.రక్ష దళ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చెవుల నరేష్



**పోరు తెలంగాణ సత్తుపల్లి ప్రతినిధి కల్లూరు** ::-పంచభూతాలతో సమానమైన గోమాతను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గోరక్ష దళ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చెవుల నరేష్ స్పష్టం చేశారు. పశుపక్ష్యాదులు ఉంటేనే ప్రకృతికి మనుగడ ఉంటుందని, గోవులను రక్షిస్తేనే మానవాళికి ఉనికి ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. మనిషి పుట్టినప్పటి నుంచి గోమాత పాలు తాగి పెరుగుతున్నాడని, అలాంటి గోవులను వధించడం, భక్షించడం ఏమాత్రం ధర్మం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గోరక్షణ ద్వారానే మానవాళికి రక్షణ లభిస్తుందని, ఇది ప్రతి మనిషి ప్రథమ కర్తవ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నరేష్ విజ్ఞప్తి చేశారు. గోవులను వధించడానికి అక్రమంగా తరలిస్తున్న వారిపై, ఆ అక్రమ రవాణాకు సహకరిస్తున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని, కఠిన చట్టాల కింద వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వర్షాల దృష్ట్యా రెండు రోజులు పాఠశాలలకు సెలవులు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్, ఐఏఎస్‌లివెల్లడి

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 23 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధికూరపాటి దాసు** : జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికలు మరియు ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, విద్యార్థుల భద్రత దృష్ట్యా జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్, ఐఏఎస్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెప్టెంబర్ 23, 24 తేదీల్లో రెండు రోజులు సెలవులు ప్రకటించారు. వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేదా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల ఎం యులు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు మరియు సంబంధిత ఆర్ సి ఓలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల నేపథ్యంలో సంబంధిత అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# BTPS ముందు BRS పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నాను జయప్రదం చెయ్యండి.అమరేందర్ యాదవ్



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ- పినపాక నియోజకవర్గం ప్రతినిధి -అశ్వాపురం సెప్టెంబర్ 23** : రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పినపాక మాజీ శాసనసభ్యులు కాంతారావు సారధ్యంలో...సింగరేణి సంస్థ నుంచి జెన్‌కోకు బొగ్గు సరఫరాను ప్రభుత్వం నిలిపివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు అనగా తేదీ: 24-09-2026 (గురువారం) ఉదయం 09:00 గంటలకు రాష్ట్రంలోని అన్ని జెన్కోల ముందు దీ=నా పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో.. రేపు ఉదయం 9 గంటలకు దీూనా గేటు ముందు మహాధర్నా కార్యక్రమానికి పిలుపునిస్తున్నాను. ఈ మహాధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై, ఈ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొంటారు. కావున ఈ మహాధర్నా కార్యక్రమానికి అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,పార్టీ అనుబంధ సంఘ నాయకులు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ యువజన నాయకులు,కార్యకర్తల అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరుకుంటున్నాను. బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్.

# చలో యాదగిరిగుట్టకు జిల్లా నుంచి భారీగా తరలిరావాలి

### గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి ఓదెల, సెప్టెంబర్ 23:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న "చలో యాదగిరిగుట్ట" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఓదెల మండలం పొత్కపల్లి లో నిర్వహించిన సమావేశంలో కార్యక్రమ ఏర్పాట్లు, పెద్దపల్లి జిల్లా నుంచి ఉద్యమకారుల తరలింపు, ప్రయాణ ఏర్పాట్లపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలను గుర్తించి వారికి తగిన గుర్తింపు, గౌరవం, సంక్షేమం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యమకారుల సమస్యలను సంబంధిత కమిటీ సమగ్రంగా పరిశీలించి, న్యాయబద్ధమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యమకారుల ఫోరం ఆర్ఎంపీ--పీఎంపీ విభాగం రాష్ట్ర కన్వీనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ చర్లపల్లి సురేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, జిల్లా కార్యదర్శి పలకల నరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కందుల అశోక్ పటేల్, జిల్లా నాయకులు మేకల శ్రీనివాస్, మాచర్ల రవీందర్ గౌడ్, గోవిందుల ఎల్లస్వామి, మద్దూరి బాలు, మల్లేశం, రవీందర్, కుక్కల రాజు, తొట్ల రాములు, చర్లపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించాలి..

### సీఎం రేవంత్ రెడ్డి..



# పద్మశాలీలకు అండగా ఉంటా

**మహేశ్వరం, సెప్టెంబర్ 24, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** : పద్మశాలీలకు అన్ని రంగాలలో అండగా ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్మన్, ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు కర్నాటి మనోహర్ ల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులో కొండ లక్ష్మణ్ బాపూజీ 33 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడానికి పద్మశాలి సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పున్న గణేష్, గుండు సుధారాణి ప్రభాకర్, పోరండ్ల శారద, లక్ష్మీనారాయణ, పాండురంగయ్య, భాస్కర్, ధనుంజయ్, మురళి, రాజకుమార్, యాదగిరి, రాపోలు భాస్కర్, శ్రావణ్, రాంప్రకాష్ పద్మశాలి సంఘం నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం

### తుమ్మల చెరువుకు గోదావరి జలాలు విడుదల చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### సీతారామ ప్రాజెక్టుతో పది నియోజకవర్గాల్లో సాగునీటి విస్తరణకు చర్యలు: మంత్రి తుమ్మల

### తొలి విడతలో 4,300 ఎకరాలకు.. దశలవారీగా 22--23 వేల ఎకరాలకు సాగునీరు: మంత్రి పొంగులేటి

### మారేళ్లపాడు ఎత్తిపోతల పథకంతో పినపాక నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుంది. పాయం

### జిల్లాలో సుమారు 16 వేల ఎకరాలకు సాగునీటి పనులకు శ్రీకారం: కలెక్టర్ అంకిత్







**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి అశ్వాపురం, సెప్టెంబర్ 23 :-** రైతుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ అశ్వాపురం మండలం మారేళ్లపాడులో ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు.మారెళ్లపాడు పథకం పంపులను ఆన్ చేసి గోదావరి జలాలను తుమ్మల చెరువుకు విడుదల చేసిన మంత్రులు అనంతరం పథకాన్ని జాతికి అంకితం చేశారు. సుమారు రూ.610 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకం ద్వారా తొలి విడతలో 4,300 ఎకరాలకు, దశలవారీగా అశ్వాపురం మండలంలో 22 నుంచి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. అనంతరం గొందిగూడెం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తుమ్మల చెరువుకు గోదావరి జలాలు అందించాలన్న అశ్వాపురం ప్రాంత రైతుల చిరకాల కోరిక నెరవేరిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారద్యం లో సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి అశ్వాపురం, పినపాక ప్రాంతం నుంచి గోదావరి జలాలను పాలేరు వరకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను ఆర్థిక ఇబ్బందులు, అనుమతులు, సవరించిన అంచనాలు తదితర సమస్యలను అధిగమిస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అవసరమైన అదనపు నిధులను ముఖ్యమంత్రి మంజూరు చేశారని మంత్రి తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు జూలూరుపాడు టన్నెల్, లలితాపురం వద్ద ఎత్తిపోతల పథకం తదితర అంశాలపై సర్వేలు నిర్వహించి సవరించిన అంచనాలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అన్నదైవం ప్రాజెక్టుకు కూడా గోదావరి జలాలను విడుదల చేస్తున్నామని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు సహకరించాలని, భూములు కోల్పోయే వారికి న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సుమారు పది నియోజకవర్గాల్లో సాగునీటి విస్తరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. భద్రాచలం నియోజకవర్గంలో ప్రగళ్లపల్లి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి పాలెంవాగు, తాలిపేరు, మోడికుంటవాగు వంటి ప్రాజెక్టులతో అనుసంధానం చేస్తే మరిన్ని మండలాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని చెప్పారు. పులుసుబొంత్ ప్రాంతంలో అటవీ అనుమతులు, ప్రత్యామ్నాయ భూముల గుర్తింపు వంటి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సాధ్యమైన ప్రాంతాల్లో చిన్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను ఏర్పాటు చేసి గోదావరి జలాలను నిల్వ చేయాలని సూచించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల రైతులకు సూచించారు. రబీ సీజన్‌లో తక్కువ నీటి అవసరం ఉన్న, తక్కువ కాలంలో పూర్తయ్యే పంటలను సాగు చేయాలని కోరారు. అశ్వారావుపేట, పినపాక ప్రాంతాల్లో ఆయిల్‌పామ్ సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోందని, అవసరమైన మేరకు మొక్కలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల ఆర్థికాభివృద్ధి, సాగునీటి వనరుల విస్తరణ, వ్యవసాయ రంగ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి హామీ మేరకు రూ.350 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామని మంత్రి తెలిపారు. పుష్కరాల నాటికి సాధ్యమైనంత మేరకు పనులు పూర్తి చేసి భద్రాచలాన్ని దక్షిణ అయోధ్యగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రహదారులు, సాగునీరు, విద్య, వైద్య రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ , ప్రజా ప్రభుత్వం పేదలు, రైతులు, గిరిజనులు, మహిళలు, నిరుద్యోగులు, యువత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత 30 నెలల్లో సుమారు 72 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా తొలి విడతలో 4,300 ఎకరాలకు, దశలవారీగా అశ్వాపురం మండలంలో 22 నుంచి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పనులు చేపడుతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. పులుసుబొంత్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి త్వరలో టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూర్గంపాడు ప్రాంతంలోని దొమ్మలవాగు రిజర్వాయర్, ఇతర చిన్న నీటిపారుదల పథకాలపై ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల తదుపరి దశల్లో అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు విస్తరించడంతో రోజుకు సుమారు 450 నుంచి 500 మంది వరకు సేవలు పొందుతున్నారని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ , రైతుల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా అశ్వాపురం మండలంలోని సుమారు 24 గ్రామాలతో పాటు ఇతర మండలాలకు కూడా సాగునీరు అందించే అవకాశం ఏర్పడిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థుల హాస్టళ్లలో కాస్మోటిక్, మెస్ ఛార్జీలు, సన్న బియ్యం వంటి సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, సామాజిక భద్రత పింఛన్లు వంటి కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభంతో అశ్వాపురం, పినపాక ప్రాంత రైతుల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. గోదావరి జలాలు తుమ్మల చెరువుకు చేరుకోవడం రైతులకు పండుగ వాతావరణాన్ని కల్పించిందన్నారు. 2005 డిసెంబర్ 31న దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుకు పునాది వేసినప్పటి నుంచి జరిగిన పరిణామాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రాజెక్టు రూపకల్పనలో మార్పులు చేసి సీతారామ ప్రాజెక్టుగా అభివృద్ధి చేశారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2025 ఆగస్టు 15న సీతారామ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. అశ్వాపురం మండలంలో కుడి కాలువ పనులకు సుమారు రూ.130 కోట్లతో పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. చింతకుంట, జగ్గారం పరిధిలోని ఎర్రబోకల చెరువు, మిట్టగూడెం పరిధిలోని లోయర్ చెరువుతో పాటు అనుసంధాన చెరువులకు నీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కుడి కాలువ ద్వారా తొమ్మిది గ్రామపంచాయతీలకు నీరు అందించి సుమారు 11,981 ఎకరాల కమాండ్ ఏరియాను స్థిరీకరించే అవకాశం ఉందన్నారు. కుడి, ఎడమ కాలువల ద్వారా 24 గ్రామపంచాయతీల పరిధిలోని 68 గ్రామాలకు, సుమారు 13,037 కుటుంబాలకు, దాదాపు 24 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని తెలిపారు. తుమ్మల చెరువు ప్రధాన కాలువను బలోపేతం చేసి కాంక్రీట్ లైనింగ్‌తో పాటు సుమారు 22 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రులను కోరారు. గొందిగూడెం, వెంకటాపురం వంటి గిరిజన గ్రామాలకు కూడా సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం నుంచి మణుగూరు ప్రాంతంలోని రెగులగండి చెరువుకు నీరు అందిస్తే సుమారు 4 వేల ఎకరాలకు సాగునీరు అందించి మూడు పంటలు పండించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. బూర్గంపాడు ప్రాంతంలోని దొమ్మలవాగు రిజర్వాయర్‌ను మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలని కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించారని చెప్పారు. మారేళ్లపాడు పథకాన్ని పూర్తి చేసేందుకు సహకరించిన అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, మారేళ్లపాడు ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలో సుమారు 16 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పులుసుబొంత్ ప్రాజెక్టుకు అవసరమైన కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండతో పాటు మొత్తం ఎనిమిది మండలాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీల సర్వే సుమారు 60 శాతం పూర్తయిందని తెలిపారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి సుమారు 600 ఎకరాల భూసేకరణ పూర్తయి అవార్డు దశలో ఉందని కలెక్టర్ తెలిపారు. భూసేకరణకు ప్రభుత్వం సుమారు రూ.46 కోట్ల నిధులు విడుదల చేసి పంపిణీ చేసినట్లు చెప్పారు. యటాలకుంట, నాగుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను వచ్చే రెండు మూడు నెలల్లో పరిశీలించి వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, సర్వేలు, అనుమతులు, డిస్ట్రిబ్యూటరీ పనులను సమన్వయంతో పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పి రోహిత్ రాజు,జిల్లా అటవీ అధికారి సిధార్ద్ విక్రమ్ సింగ్ , భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ , నీటిపారుదల శాఖ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి







## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 23, 2026 :** వినాయక నవరాత్రుల అనంతరం నిర్వహించే నిమజ్జన కార్యక్రమాన్ని సామరస్యంతో, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుపుకోవాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెంలో నిమజ్జన ప్రాంతాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, ఎస్ ఐ లతో కలిసి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్డ్ తెగల బాలుర సంక్షేమ వసతి గృహం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, విద్యా బోధన, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతో కలిసి సందర్శించి భోజనశాల, అదనపు గదులు, వంటశాల, సామాగ్రి నిల్వ గది, వసతి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ క్రమంలో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలను పరిశీలన పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టాలని, అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సదుపాయాల వివరాలను తెలుసుకున్నారు. గర్భిణులు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు చేసుకొని సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు తీసుకోవాలని, ప్రసవం ఆసుపత్రిలోని చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలకు అందించవలసిన టీకాలను సకాలంలో అందించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

## రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ సురేంద్రమోహన్



**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 23, 2026:** ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు సరిపడా మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు(రెవెన్యూ), జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా మార్కెటింగ్ అధికారులు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా నోడల్ శాస్త్రవేత్తలకు డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ, ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల వరి ధాన్యం కొనుగోలు, బోనస్ చెల్లింపు, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక వ్యవసాయ పట్టభద్రుని గాని, డిప్లమా అభ్యర్థిని గాని గుర్తించి వారికి సన్నరకం వరి ధాన్యాలపై అవగాహన, శిక్షణ ఇప్పించి కొనుగోలు కేంద్రాలకు వాలంటీర్ గా నియమించాలని, వారికి నెలవారీగా గౌరవ భృతి చెల్లించి వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే ముందు అవసరమైన తూకం యంత్రాలు, గన్నీ సంచులు, టార్పాలిన్లు, ఇతర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలలో ఏర్పాటు చేయకుండా తగిన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియలలో ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించేలా వాహనాల ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన సూచనలు, శిక్షణ అందించాలని, రైతులకు ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం, కొనుగోలు విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ జిల్లాలో వానాకాలం 2026-27 సంబంధించి ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనలో జర్నలిస్టులకు చేదు అనుభవం

## ప్రెస్ గ్యాలరీ లేకపోవడం..
## భోజన ఏర్పాట్లలోనూ నిర్లక్ష్యం
## డీఈపై జర్నలిస్టుల అసంతృప్తి

భద్రాద్రి కొత్తగూడెం,





**పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి,అశ్వాపురం సెప్టెంబర్ 23 :-** మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జర్నలిస్టులకు చేదు అనుభవం ఎదురైంది.మారెళ్లపాడు డీసీ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రత్యేకంగా ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయకపోవడంతో మీడియా ప్రతినిధులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు రాష్ట్రానికి చెందిన ముగ్గురు మంత్రులు హాజరయ్యే కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయిలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు వస్తారనే విషయం అధికారులకు ముందుగానే తెలిసి ఉండాల్సిందని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు.మీడియా కవరేజ్‌కు అవసరమైన కనీస సౌకర్యాలపై ముందస్తు ప్రణాళిక లేకపోవడంపై జర్నలిస్టులు అసంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా పంప్‌హౌస్ వద్ద భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు ముందుగా సమాచారం ఇచ్చినా, అక్కడ కూడా మీడియా ప్రతినిధులకు తగిన ఏర్పాట్లు కనిపించలేదని వారు వాపోయారు.ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ఈఈ, డీఈలు ఎందుకు శ్రద్ధ చూపలేదని జర్నలిస్టులు ప్రశ్నించారు.రాష్ట్ర మంత్రులు పాల్గొనే కార్యక్రమంలో మీడియా కవరేజ్ ఏ స్థాయిలో ఉంటుందో అధికారులకు తెలియదా అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారులి.ఇలాంటి కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌తో పాటు మీడియా సౌకర్యాలపై కూడా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులు ఇబ్బందులు పడాల్సి రావడం బాధాకరమని పినపాక నియోజక వర్గంలోనీ చెందిన పలువురు మీడియా ప్రతినిధులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నతాధికారులు ఈ విషయాన్ని పరిశీలించి, ప్రభుత్వ కార్యక్రమాల్లో మీడియాకు తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరారు.

# ఆయుర్వేద వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 23, 2026:** ఆయుర్వేదంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మెగా ఆయుర్వేద వైద్య శిబిరానికి హాజరై శిబిరంలో అందిస్తున్న ఆయుర్వేద వైద్య సేవలు, వివిధ ఆయుర్వేద ఔషధాలను పరిశీలించి, వాటి వినియోగం, ప్రయోజనాల గురించి ఆయుర్వేద వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదం ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. జీవనశైలి మార్పుల కారణంగా వచ్చే రక్తపోటు, మధుమేహం తదితర అసంక్రమణ వ్యాధుల నియంత్రణలో ఆరోగ్యకరమైన ఆహారం, క్రమబద్ధమైన జీవన విధానం, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి అలవాట్ల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, జిల్లాలోని 12 ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు అందించడం తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, అందిస్తున్న సేవల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపుకు సంబంధించిన రికార్డులు, పత్రాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సదరం శిబిరానికి వచ్చిన సికిల్ సెల్, ఎనీమియా బాధితులు, వారి తల్లిదండ్రులకు కూడా ఆయుర్వేద వైద్యం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డా. శ్రీధర్, జిల్లా ఆయుర్వేద వైద్యాధికారి డా.నీరజ, జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్ రాథోడ్, ఆయుష్ వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గణేష్ నిమజ్జనానికి పూర్తి స్థాయి ఏర్పాట్లు**

జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని గణేష్ నిమజ్జన ప్రాంతాలను సందర్శించి భక్తులు, ప్రజలకు కల్పించిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో ఏర్పాటు చేసిన బారికేడింగ్, లైటింగ్, త్రాగునీరు, భద్రతా ఏర్పాట్లు, తదితర సౌకర్యాలను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని, నిమజ్జన ప్రాంతాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్త ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్యా బోధన తీరు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు సంబంధించి సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణా నాయక్



**మహేశ్వరం, సెప్టెంబర్ 24, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** పెద్దమ్మ తండా గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండా ప్రజలతో పాటు మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు. అనంతరం తండా ప్రజలతో కలిసి గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు సభావత్ లచ్యా నాయక్, మాజీ ఎంపీపీ గోబీ, పెద్దమ్మ తండా గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టుకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల సదాశయ ఫౌండేషన్ ,పద్మశాలి గ్రామ సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు మేర్గు భీష్మాచారి డిమాండ్ తెలంగాణ ఉద్యమ యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టుకు పెట్టాలని ఓదెల పద్మశాలి సంఘం డిమాండ్ చేసింది. వరంగల్‌కు చారిత్రక, సాంస్కృతికంగా ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, అలాంటి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న విమానాశ్రయానికి తెలంగాణ సమాజానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడి పేరు పెట్టడం ద్వారా ఆయన సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసినట్లవుతుందని సంఘం పేర్కొంది. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టుకు "కొండా లక్ష్మణ్ బాపూజీ అంతర్జాతీయ విమానాశ్రయం"గా నామకరణం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సదాశయ ఫౌండేషన్ తరపున కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలకు తగిన గౌరవం కల్పించడం సమాజం, ప్రభుత్వాల బాధ్యత అని వారు పేర్కొన్నారు.

# గుండాల మండలంలో పర్యటించిన మాజీ ప్రభుత్వ రేగా కాంతారావు



**కొత్తగూడెం, (పోరు తెలంగాణ -పినపాక నియోజకవర్గం ప్రతినిధి -వల్లెపోగు రాము) గుండాల సెప్టెంబర్ 23 :-** మండలం సాయనపల్లి గ్రామంలో ఇటీవల హార్ట్ ఎటాక్ తో మరణించిన బొమ్మెర్ల లక్ష్మి గారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఈ కార్యక్రమంలో గుండాల మండల అధ్యక్షులు, సర్పంచులు,మాజీ సర్పంచులు, వార్డ్ నెంబర్లు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మొరంపల్లి బంజర్‌లో గాలి వర్షం బీభత్సం విద్యుత్ స్తంభాలు నేలకూలి

## ఇళ్లపై విరిగిపడిన చెట్లు.. తెగిపోయిన విద్యుత్ తీగలు.. భయాందోళనలో గ్రామస్తులు





**బూర్గంపహాడ్: సెప్టెంబర్ 23 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర్ గ్రామంలో బుధవారం వీచిన బలమైన గాలులకు బీభత్స పరిస్థితి నెలకొంది. గాలుల ధాటికి భారీ చెట్లు నేలకూలడంతో పాటు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపోయి ఇళ్లపై పడటంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు ఇళ్లపై పడటంతో ఇళ్లకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. విద్యుత్ స్తంభాలు, తీగలు నేలకూలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యుత్ తీగలు తెగిపడి ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యుత్ స్తంభాలు, తెగిపడిన తీగలకు దూరంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నేలకూలిన చెట్లను తొలగించి, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, తీగలను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గాలి బీభత్సంతో జరిగిన నష్టాన్ని అధికారులు పరిశీలించి, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దోమకొండలో పెన్షన్లు పంపిణీ పరిశీలించిన మాజీ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి 23.(పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో సోమవారం రోజున పెన్షన్ పంపిణీ ప్రక్రియను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ పరిశీలించారు. దుబ్బ బంగ్లాలో ఆరుగురు సిబ్బందితో, పలుగడ్డ సుభాష్ దగ్గర నలుగురు సిబ్బందితో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. దోమకొండల 3258 పింఛన్లు వివిధ గ్రామాలలో 7245 మండల మొత్తం కలిపి పింఛన్ పంపిణీ చేస్తున్నమని తెలిపారు ఈ సందర్భంగా పోస్ట్ మాస్టర్ సురేష్ కు 10మంది సిబ్బంది తో మహిళలకు,వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెన్షన్ పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నస్పూర్ శ్రీ సిద్ధి వినాయక

# గణేష్ మండలి లడ్డు వేలం



**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 23 :** టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి నస్పూర్ లో లడ్డు వేలం పాటలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం పల్లవి శ్రీహరి కూతురు అల్లుడు గడియారం అనూహ్య అనురాగ పుణ్య దంపతులు అత్యధిక పాట 20116 రూపాయలతో అత్యధిక పాట పాడి వేలంలో శ్రీ సిద్ధి వినాయకుని లడ్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు గడియారం పల్లవి శ్రీహరి పుణ్య దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్ష ,కార్యదర్శులు గుండేటి యోగేశ్వర్, కస్తూరి నాగేశ్వర్, టి ఎన్ జి ఓ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్ ఉపాధ్యక్షులు సైశీడ్ల మొండయ్య టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నాయకులు పుప్పాల హనుమంత రావు పొన్న మల్లయ్య శ్రీపతి బాపురావు బొడ్డు శ్రావణ్ కుమార్ భూముల రామ్మోహన్ సతీష్ కుమార్ తిరుపతి రెడ్డి సునీత టి.తిరుపతి జె.రాంకుమార్ ప్రసాద్ ఉషన్న టీఎన్జీవో కాలనీనాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత లక్ష్మీపురం దిశగా అడుగులు క్లాత్ బ్యాగ్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు సెప్టెంబర్ 23 తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** లక్ష్మీపురం గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా, స్వచ్ఛ లక్ష్మీపురంగా తీర్చిదిద్దడంతో పాటు ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా లక్ష్మీపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి క్లాత్ బ్యాగ్ ను అభివృద్ధి ప్రదాత పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా క్లాత్ బ్యాగ్‌ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. లక్ష్మీపురం గ్రామాన్ని పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలిపేందుకు గ్రామ ప్రజల భాగస్వామ్యంతో నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా క్లాత్ బ్యాగులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛతతో పాటు పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు పరిధిలో గల వినాయక నిమజ్జన భద్రత ఏర్పాట్లు

కమిషనర్ జి.సాయి కృష్ణారెడ్డి



**పోరు తెలంగాణ సత్తుపల్లి ప్రతినిధి కల్లూరు :**-వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి కల్లూరు లోని మున్సిపాలిటీ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమం కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు నాగుల చెరువు వద్ద ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ జి సాయి కృష్ణారెడ్డి తెలిపారు తమ సిబ్బందితోపాటు అగ్నిమాపక కేంద్రం ను వారి సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు మండలంలోని ఒకేసారి ఒకేరోజు నిమజ్జన కార్యక్రమాలు 23 గ్రామాలలో మున్సిపాలిటీలో ఒకేరోజు 30 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తుండటంతో అధికారులు మరియు పోలీస్ బందోబస్తు చర్యల మధ్య నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవ కమిటీలు నిర్వహిస్తున్నారు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు తోపాటు అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## BTPS ముందు BRS పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నాను జయప్రదం చేయండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు






**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ పినపాక నియోజవర్గ ప్రతినిధి) మణుగూరు సెప్టెంబర్ 23 :**- మిత్రులారా నమస్కారం, సింగరేణి సంస్థ నుంచి జెన్‌కోకు బొగ్గు సరఫరాను ప్రభుత్వం నిలిపివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు అనగా తేదీ: 24-09-2026 (గురువారం) ఉదయం 09:00 గంటలకు రాష్ట్రంలోని అన్ని జెన్కోల ముందు దీ=ూ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో.. రేపు ఉదయం 9 గంటలకు దీూూ గేటు ముందు మహాధర్నా కార్యక్రమానికి పిలుపునిస్తున్నాను. ఈ మహాధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా హాజరై, ఈ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొంటారు.కావున ఈ మహాధర్నా కార్యక్రమానికి అన్ని మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు,ూూజూ అధ్యక్షులు, మాజీ రైతు బంధు కన్వీనర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, ుదీ+ఖూ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, మహిళ నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, ూజ,ూ, దీజ, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా వారియర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో రేపు ఉదయం 9 గంటలకు దీూూ గేటు వద్దకు చేరుకుని మహాధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.రేగా కాంతారావు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు.

# తుఫాన్ దెబ్బకు అతలాకుతలం మొరంపల్లి బంజర్‌లో భయానక పరిస్థితులు

ఇళ్లపై విరిగిపడ్డ చెట్లు

నేలకూలిన విద్యుత్ స్తంభాలు

తెగిపోయిన విద్యుత్ తీగలు

భయాందోళనలో గ్రామస్తులు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, (పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము)బూర్గంపాడు, సెప్టెంబర్ 23:**- బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామంలో బుధవారం వీచిన బలమైన ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఒక్కసారిగా గాలుల తీవ్రత పెరగడంతో గ్రామంలోని పలు ప్రాంతాల్లో భారీ చెట్లు నేలకూలాయి. మరికొన్ని చెట్ల కొమ్మలు విరిగిపడి ఇళ్లపై పడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గాలుల ధాటికి విద్యుత్ స్తంభాలు సైతం విరిగిపడి నేలకూలడంతో గ్రామంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తెగిపోయి రోడ్లపై, ఇళ్ల సమీపంలో పడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తెగిపడిన విద్యుత్ తీగలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాల్లో ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, పశువులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు. గాలుల కారణంగా కొన్ని ఇళ్లపై చెట్లు, భారీ కొమ్మలు విరిగిపడటంతో ఇళ్లకు నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు. అదృష్టవశాత్తు పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరగలేదని స్థానికులు చెబుతున్నారు. అయితే విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలడంతో గ్రామంలోని పలు ప్రాంతాల్లో రాకపోకలకు కూడా ఇబ్బందులు ఏర్పడ్డాయి. గాలి బీభత్సంతో నష్టపోయిన ప్రాంతాలను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నేలకూలిన చెట్లను తొలగించి రహదారులను క్లియర్ చేయడంతో పాటు, విరిగిన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని, తెగిపోయిన విద్యుత్ తీగలను మరమ్మతులు చేసి సరఫరాను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా గాలుల కారణంగా ఇళ్లకు నష్టం వాటిల్లిన కుటుంబాలను అధికారులు గుర్తించి నష్టాన్ని అంచనా వేయాలని, బాధితులకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి ప్రమాదకర పరిస్థితులను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన డిసిసి అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 23, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా ఇటీవల నూతనంగా నియమితులైన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బుధవారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం తమ సహకారం కావాలని ఆమె కోరారు. అనంతరం ఇబ్రహీంపట్నం, షాద్ నగర్ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్ లను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ పటిష్టత కోసం ఇరువురు నేతలు చర్చించారు.

# గణనాథుడికి ఘన వీడ్కోలు

గూడెం గోదావరిలో గణేశ నిమజ్జనం



**పోరు తెలంగాణ ప్రతినిధి :** రవి,దండేపల్లి మండలం గూడెం గ్రామంలో గణేశ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో కొలువుదీరిన గణనాథుడి విగ్రహాన్ని బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు. భక్తులు మేళతాళాలు, డప్పు చప్పుళ్ల మధ్య గణేశ విగ్రహాన్ని గోదావరి నది వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. అనంతరం గోదావరి నదిలో గణనాథుడిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాథుని లడ్డు వేలం 51 వేల రూపాయలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 23, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** కల్వకోలు గ్రామంలో నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని లడ్డు వేలం పాటను గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ కుమారుడు బక్కని రవి వేలం పాటలో పాల్గొని 51 వేల రూపాయల కు దక్కించుకున్నాడు. వేలంపాట ప్రారంభం నుండి లడ్డును దక్కించుకునేందుకు పలువురు పోటాపోటీగా వేలం పాటలో పాల్గొన్నారు. చివరకు 51 వేలకు లడ్డును వేలం పాటలో బక్కని రవి దక్కించుకున్నారు. గ్రామా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన గణనాథుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, అశోక్, శంకరయ్య, సిద్దు, బబ్లు, మహేందర్, అరవింద్, శివ, నరేష్, చంద్రయ్య, సుమన్, శంకరయ్య, నవీన్ పాల్గొన్నారు.

## కిసాన్ నగర్ పద్మశాలి సంఘం గణనాథుడికి ఘనంగా వీడుకోలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలో భాగంగా బుధవారం రోజున గణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జనానికి ముందు మండపాల దగ్గర కమిటీ సభ్యులు, భక్తులు ట్రాక్టర్ల పైన విద్యుత్తు దీపాలతో పూల మాలలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు.వినాయకుడిని వాడవాడన తిరుగుతూ భక్తులు ఎంతో ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంఘ సభ్యులు,మహిళలు ఆటపాటలతో,నాట్యలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మ్యాక నరేందర్,ఉపాధ్యక్షుడు మోహన్, కార్యదర్శి జిందం రాజు, సలహాదారుడు శివకుమార్,సర్పంచ్ రామ్ రాజ్ గౌడ్, ఉప సర్పంచ్ స్వామి నాథ్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో విద్యుత్ లిఫ్ట్ సమస్యలు పరిష్కరించాలి



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల విద్యుత్ సరఫరా, జనరేటర్, లిఫ్ట్ సదుపాయాలను అందుబాటులోకి తేవాలని సీపీఎం నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. విద్యుత్ అంతరాయంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని, జనరేటర్ పనిచేయకపోవడం, లిఫ్ట్ అందుబాటులో లేకపోవడంతో వృద్ధులు, గర్భిణీలు, అత్యవసర రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తక్షణమే మరమ్మతులు చేపట్టి మౌలిక సదుపాయాలను పటిష్ఠం చేయాలని కోరారు.

# నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**పోరు తెలంగాణ నెక్కొండ:** మండలంలోని నెక్కొండ చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కోసం చేస్తున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ ఈ రోజు సాయంత్రం కురుస్తున్న వర్షంలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువు కట్టపై ఏర్పాటు చేసిన రోడ్డు మరమ్మతులు, భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా నడిచి చూశారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, పోలీసు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ రెవెన్యూ మండల అధికారులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ





**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 23:** పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అప్పలరావుపేట హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న మాకే నామ్ ఏక్ పేడ్ 3.0 కార్యక్రమంలో భాగంగా నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక్కో విద్యార్థి , ఉపాధ్యాయుడు స్వచ్ఛందంగా మూడేసి మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాలని నిర్ణయించారు. జామ, సీతాఫలం, నేరేడు, మలబార్ పండ్ల మొక్కలు, మందార, గన్నేరు , మల్లె, సన్న జాజి, నూరువరాలు, నీడను , ప్రకృతి అందాన్ని పెంచే గుల్ మహర్,కానుగ మొక్కలను నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో హెచ్ఎం శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ హరిత విద్యాలయం 2026 కార్యక్రమాన్ని పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నమన్నారు.ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణకు విద్యార్థులు చొరవ చూపాలని కోరారు. ప్రకృతికి హాని చేసే వ్యర్థాలను సేకరించి నిర్దిష్ట పద్ధతిలో తరలించాలని కోరారు. మొక్కలను విరివిగా పెంచి భూతాపాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లి పేరిట మాతృ వాత్సల్యాన్ని చాటుతూ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌరపు యాకయ్య, మాటేటి దయాకర్, తేజావత్ రమేష్, భూక్యా సునీత, అంగన్వాడి టీచర్లు సుజాత మహేశ్వరి ఆయాలు రమాదేవి వెంకటలక్ష్మి తో పాటు విద్యార్థులు , వారి తల్లులు పాల్గొన్నారు.

## ఓదెల లోగణపతుల కు ఘనంగా వీడ్కోలు

గణపతి నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు, స్థానికులు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో నిమజ్జన శోభాయాత్రలో భాగంగా బుధవారం రోజున గణపతికి ఘనంగా వీడ్కోలు పలికి నిమజ్జనానికి ముందు మండపాల దగ్గర కమిటీ సభ్యులు, భక్తులు ట్రాక్టర్ల పైన విద్యుత్తు దీపాలతో పూల మాలలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ట్రాక్టర్లపై గణపతులు వాడవాడనా తిరుగుతూ భక్తులు ఎంతో ఉత్సాహంగా శోభయాత్రలో పాల్గొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు .వినాయక సాగర్ లో గణపతులను నిమజ్జనం చేశారు భక్తులు. నిమజ్జనానికి వినాయక సాగర్ వద్ద స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ గ్రామపంచాయతీ సిబ్బందితో పూర్తి ఏర్పాట్లు చేశారు.

## గడువులోగా హియరింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం రొంపల్లి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ హియరింగ్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ కె. హరిత పరిశీలించారు. హియరింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలోని ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, నమోదు దరఖాస్తులను డిక్లరేషన్‌తో పాటు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యా బోధన, సదుపాయాలను పరిశీలించారు. సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని సూచించారు. పాఠశాలలోని వినాయకుడిని దర్శించుకుని పూజలు చేశారు.రొంపల్లి గ్రామపంచాయతీ మెస్రంగూడలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, మర్కగూడ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించి, విద్యార్థుల పఠనా సామర్థ్యాలను తనిఖీ చేసి చాక్లెట్లు అందజేశారు. రొంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాజరు పట్టిక, మందుల నిల్వల రిజిస్టర్‌లను పరిశీలించారు. ముందస్తు అనుమతి లేకుండా వైద్యాధికారి గైర్హాజరైనందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నగేష్, వైద్యులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ దరఖాస్తులపై కాలయాపనకు చెక్ పెట్టాలి

పిఐఓలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి

ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐపై పూర్తి అవగాహన కల్పించాలి

బీపీఎల్ కార్డు ఉన్నవారికి ఆర్టీఐ సమాచారం ఉచితంగా అందించాలి

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఉమ్మడి వరంగల్ జిల్లా స్టూడెంట్ సెక్రెటరీ ఎద్దు రాహుల్.



**పోరు తెలంగాణ న్యూస్// వరంగల్ :** సమాచార హక్కు చట్టం–2005 ప్రజలకు ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి కల్పించిన చట్టబద్ధమైన హక్కు అని, ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు (PIO\T), అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు (APIO\T) ఆర్టీఐ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొన్ని కార్యాలయాల్లో ఆర్టీఐ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, సంబంధిత అధికారికి బదిలీ, సమాచార సేకరణ, సమాధానం ఇవ్వడం వంటి ప్రక్రియల్లో ఆలస్యం జరుగుతోందన్న ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అంశాలపై ప్రభుత్వం కార్యాలయ స్థాయిలో పర్యవేక్షణ పెంచి, అధికారులకు చట్టపరమైన శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**5 రోజుల్లో బదిలీ చేయాల్సిన దరఖాస్తులు ఆలస్యం కాకూడదు**

దరఖాస్తులో కోరిన సమాచారం మరో ప్రజా అధికార సంస్థ వద్ద ఉంటే, ఆర్టీఐ చట్టం సెక్షన్ 6(3) ప్రకారం సంబంధిత ప్రజా అధికార సంస్థకు దరఖాస్తును బదిలీ చేసే నిబంధన ఉంది. ఈ బదిలీ సాధారణంగా దరఖాస్తు అందిన తేదీ నుంచి 5 రోజుల్లోపు చేయాలి. వీకానీ దరఖాస్తులు సంబంధిత కార్యాలయానికి చేరిన తర్వాత వాటిని పరిశీలించకుండా 10 రోజులు, 20 రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచితే, సమాచారాన్ని పొందే పౌరుడి చట్టబద్ధమైన హక్కుపై ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ దరఖాస్తు స్వీకరించిన తేదీ, బదిలీ చేసిన తేదీ, సంబంధిత పిఐఓ, సమాధానం పంపిన తేదీ తదితర వివరాలను నమోదు చేసే పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

**30 రోజుల గడువు పాటించాలి చివరి రోజున నిర్లక్ష్యపు సమాధానాలు వద్దు**

సెక్షన్ 7(1) ప్రకారం సాధారణంగా ఆర్టీఐ దరఖాస్తుదారుడికి నిర్ణీత కాలపరిమితిలో సమాచారం అందించాలి. సమాచారం ఇవ్వలేని సందర్భంలో చట్టంలోని సంబంధిత మినహాయింపు నిబంధనలను ఆధారంగా చేసుకుని కారణాలను తెలియజేయాలి. "మా దగ్గర సమాచారం లేదు" అనే సమాధానం మాత్రమే ఇచ్చి విషయం ముగించకుండా, సమాచారం ఏ ప్రజా అధికార సంస్థ వద్ద ఉందో తెలిసిన సందర్భాల్లో చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు అందలేదని చెప్పడం, రికార్డులను పరిశీలించకుండా సమాధానం ఇవ్వడం, సమాచారం కోసం దరఖాస్తుదారుడు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రావడం వంటి సమస్యలను నివారించేందుకు ఆర్టీఐ దరఖాస్తుల ట్రాకింగ్ వ్యవస్థను తీసుకురావాలని కోరారు

**సెక్షన్ 7(6), అప్పీల్ విధానంపై అధికారులకు అవగాహన అవసరం**

ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 7(6) ప్రకారం చట్టం నిర్దేశించిన కాలపరిమితిలో సమాచారం ఇవ్వడంలో ప్రజా అధికార సంస్థ విఫలమైన సందర్భాల్లో, సమాచారం ఉచితంగా అందించాల్సిన నిబంధన వర్తిస్తుంది.

అలాగే సమాచారం అందకపోయినా, అసంపూర్ణంగా లేదా చట్టానికి అనుగుణంగా కాకుండా సమాధానం వచ్చినా దరఖాస్తుదారుడికి సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. తదుపరి చట్టబద్ధమైన అప్పీల్/ఫిర్యాదు మార్గాలు కూడా ఉన్నాయని అధికారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు బీపీఎల్ టెల్లరీషన్ కార్డు ఉన్న దరఖాస్తుదారుల నుంచి ఆర్టీఐ దరఖాస్తు రుసుము వసూలు చేయకుండా, వారికి సమాచారాన్ని ఉచితంగా అందించాల్సిన నిబంధనను అధికారులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బీపీఎల్ కార్డు ఉన్నవారికి ఈ సౌకర్యంపై ప్రభుత్వ కార్యాలయాల్లో స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంచి, దరఖాస్తుదారులకు అవగాహన కల్పించాలని కోరారు.

PIOలకు మరియు ప్రభుత్వ ఉద్యోగికి RTIపై అవగాహన కల్పించాలి

ఆర్టీఐ చట్టం కేవలం పిఐఓల బాధ్యత మాత్రమే కాదని, ఒక దరఖాస్తుకు అవసరమైన రికార్డులు వివిధ విభాగాలు, శాఖలు లేదా కార్యాలయాల్లో ఉండవచ్చని ఆయన అన్నారు. అందువల్ల ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సంబంధిత సిబ్బందికి కూడా ఆర్టీఐపై ప్రాథమిక అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వం ప్రత్యేకంగా RTI Training Programme నిర్వహించి:

సెక్షన్ 2 – ముఖ్యమైన నిర్వచనాలు
సెక్షన్ 4 – స్వచ్ఛంద సమాచార వెల్లడి
సెక్షన్ 6(1) – సమాచార దరఖాస్తు
సెక్షన్ 6(3) – సంబంధిత ప్రజా అధికార సంస్థకు బదిలీ
సెక్షన్ 7(1) – సమాచార సరఫరా
సెక్టిన్ 7(5): BPL వర్గానికి చెందిన వ్యక్తి నుంచి సమాచారానికి సంబంధించిన ఫీజు వసూలు చేయరాదు.
సెక్షన్ 7(6) – ఆలస్యమైన సమాచారాన్ని ఉచితంగా అందించడం
సెక్షన్ 8 – సమాచార వెల్లడి నుంచి మినహాయింపులు
సెక్షన్ 10 – విడదీయగల సమాచారం
సెక్షన్ 11 – మూడో వ్యక్తికి సంబంధించిన సమాచారం
సెక్షన్ 19 – అప్పీల్ విధానం
సెక్షన్ 20 – చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా బాధ్యత/పెనాల్టీ అంశాలు

వంటి ముఖ్యమైన నిబంధనలపై పిఐఓలు, ఏపీఐఓలు మరియు సంబంధిత ప్రభుత్వ సిబ్బందికి ప్రాయోగిక శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "ఆర్టీఐ చట్టం ప్రజల హక్కును రక్షించే పారదర్శకత సాధనం. దరఖాస్తుదారుడు సమాచారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, చట్టం నిర్దేశించిన విధంగా ప్రతి దరఖాస్తును స్వీకరించి, పరిశీలించి, అవసరమైతే సంబంధిత అధికారికి బదిలీ చేసి, నిర్ణీత కాలపరిమితిలో చట్టబద్ధమైన సమాధానం అందించే వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేయాలి. బీపీఎల్ టెల్లరీషన్ కార్డు ఉన్నవారికి ఆర్టీఐ సమాచారం ఉచితంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. పిఐఓలు మరియు సంబంధిత ప్రభుత్వ సిబ్బందికి ఆర్టీఐ చట్టంపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు.

## వ్యవసాయంలో ప్రమాదకర రసాయనిక ఎరువులు ఉపయోగించడం వల్ల భూమి పాడైపోయి పంట విషపూరితం



**పోరు తెలంగాణ న్యూస్//యాదాద్రి భువనగిరి జిల్లా :** మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల మన నేల, పర్యావరణం మరియు మన ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం పడుతోంది అనేది మనం సీరియస్‌గా ఆలోచించాలి అని అన్నారు. మన అమ్మలాంటి భూమికి విషం పోసి... అదే భూమి పండించిన ఆహారాన్ని మనమే తింటున్నాం, అందువల్ల

**భూమి పాడై పోతుంది మనం రోగాల బారిన పడుతున్నాం.**

కనుక వ్యవసాయంలో ప్రమాదకర రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ, సురక్షితమైన మరియు స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలి అని పిలుపు ఇచ్చారు. సిక్కిం తరహా సుస్థిర, సహజ వ్యవసాయం వైపు అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది అని అన్నారు.

## భూపాలపట్నం-కేశవపట్నం రహదారి మరమ్మతులు



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** సిర్పూర్(టి) మండలంలోని భూపాలపట్నం నుంచి కేశవపట్నం వరకు రహదారి మరమ్మతు పనులు చేపట్టారు. రహదారి దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతులు చేయడంతో ప్రయాణికులు, గ్రామస్థులకు రాకపోకలు సులభతరం కానున్నాయి. భూపాలపట్నం, కేశవపట్నం గ్రామాలు పరస్పరం సమీపంలో ఉన్న ప్రాంతాలు కావడంతో ఈ మార్గం స్థానిక రాకపోకలకు ఉపయోగకరంగా ఉంటుంది.

# మహమ్మద్ అజీమ్ జ్ఞాపకార్థం పండ్ల పంపణి

ఆర్టీ ఐ సహా రక్షణ చట్టం 2005 జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్ కమిటీ సభ్యులఆధ్వర్యంలో.....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణం ఎల్లాగౌడ్ తోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఆర్టీ ఐ కార్యకర్త, ఆర్.ఎం.పి. వైద్యుడు మహమ్మద్ అజీమ్ జ్ఞాపకార్థంగా ఆర్.ఎం.పి., పి.ఎం.పి. కాగజ్‌నగర్ మండల అధ్యక్షులు తౌటం శ్రీనివాస్, స.హ. రక్షణ చట్టం--2005 కొమురం భీం జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మహమ్మద్ అజీమ్ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులతో పాటు, ఆయనను నమ్ముకున్న ప్రజలకు తీరని లోటు ఏర్పడిందని అన్నారు. వైద్యుడిగా ప్రజలకు సేవలందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన ముందుండేవారని అన్నారు. ఆర్టిఐ కార్యకర్తగా అవినీతికి వ్యతిరేకంగా ఎంతో పోరాడారని గుర్తు చేశారు. అజీమ్ ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమని, ఆయన ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఆయన జ్ఞాపకార్థంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. అజీమ్ ఆశయ సాధన ప్రజల అభివృద్ధి, పారదర్శకత, జవాబుదారితనం ప్రభుత్వ పాలన, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు వారి సోదరుడు ఆర్టిఐ కార్యకర్త మహమ్మద్ అష్రఫ్ చేస్తున్న పోరాటానికి తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స.హ రక్షణ చట్టం 2005 కోమురం భీం జిల్లా ముఖ్య సలహాదారు రాంటెంకి కృష్ణ, సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాస్ నాగేష్, కాగజ్‌నగర్ మండల అధ్యక్షులు కదారి శ్రీనివాస్,




దుర్గం సంతోష్, గగన్ రాయ్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు

డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ హెచ్చరిక....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరమెరి మండలం మోడీ స్కూల్ కాంప్లెక్స్‌లో బుధవారం రాసిమెట్ట, అనార్పల్లి, మోడీ పాఠశాల సముదాయాల ఉపాధ్యాయులతో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ సమావేశం నిర్వహించారు. గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జాదవ్ అంబాజీ స్పష్టం చేశారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని, ప్రాథమిక స్థాయిలో బలమైన పునాది కోసం ఎఫ్ఎల్ఎన్ ఆధారిత విద్యా విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థుల హాజరు, పాఠశాల రికార్డులు, పరిశుభ్రత, సౌకర్యాలపై సమావేశంలో చర్చించారు. యూనిఫామ్స్, నోట్‌బుక్స్, బ్యాగులు తదితర సామగ్రి సక్రమంగా అందించాలని, ఉపాధ్యాయుల హాజరు, బోధనా ప్రణాళికలు, అభ్యసన ఫలితాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు




ఆదేశాల మేరకు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చదవడం, రాయడం, గణితం, భాషా నైపుణ్యాలు, ఆలోచనా శక్తి, సృజనాత్మకత వంటి అంశాలను ప్రాథమిక స్థాయిలోనే పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. పాఠశాలల పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని, నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం కనిపిస్తే నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జాదవ్ అంబాజీ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఈఓ గోడం చందన్, ఏసీఎంఓ పూర్కా ఉద్ధవ్, ఏటీడీఓ శ్రీనివాస్, జీసీడీఓ కొట్నాక్ శకుంతల, మూడు స్కూల్ కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు అనిత, ప్రేమదాస్, సురేష్, ఎస్సీఆర్పీలు శంకర్, నరేష్, శ్యాంరావుతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గిన్నెదరి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ కె. హరిత ఆకస్మికంగా సందర్శించారు. హాజరు పట్టిక, ఆపరేషన్ థియేటర్, మందుల నిల్వ గది పరిసరాలను పరిశీలించి, వైద్య సేవలు పొందుతున్న ప్రజల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు, ఇతర అంటువ్యాధులతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రతిరోజు సందర్శించి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. నెలలు నిండిన గర్భిణులను సుఖ ప్రసవం కోసం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజల పట్ల వైద్యులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం తిర్యాణి మండలం విజయనగర్ గ్రామంలోని జంగుబాయి మండల సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తయారు చేస్తున్న యూనిఫామ్‌ల నాణ్యతను పరిశీలించారు. కుట్టుపనిలో నాణ్యత పాటించాలని, విద్యార్థులకు మరో జత దుస్తులు త్వరగా సిద్ధం చేయాలని సూచించారు.

## ఎలక్ట్రికల్ స్కూటీని డ్రా లో గెలుచుకున్న మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా డ్రా



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో వినాయకుని నవరాత్రుల ఉత్సవంలో భాగంగా ఎలక్ట్రికల్ స్కూటీ కూపన్ డ్రా పెద్దపెల్లి శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు చేతుల మీదగా డ్రా తీయడం జరిగింది ఈ కూపన్ విజేత శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ కి రావడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

21 మందికి నియామక ఉత్తర్వులు.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జిల్లా ఉపాధి కల్పన శాఖ, కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించాయి. నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీల సహకారంతో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి తెలిపారు. కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహిస్తామని, డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో స్థిరపడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. కిరణ్ కుమార్ తెలిపారు. ఉద్యోగాల కోసం 70 మంది అభ్యర్థులు హాజరు కాగా, కేకే సోలార్ ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యం ఇంటర్వ్యూలు నిర్వహించి 21 మందిని ఎంపిక చేసి నియామక ఉత్తర్వులు అందజేసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి. లక్ష్మీనరసింహం, ప్లేస్‌మెంట్ సెల్ ఇన్‌చార్జ్ ఇ. శారద, అకడమిక్ కో–ఆర్డినేటర్ డి. జనార్ధన్, అధ్యాపకుడు ఎం. రాజేశ్వర్ పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను సన్మానించిన విశ్రాంత ఉద్యోగులు



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్‌నగర్ సబ్ డివిజన్‌కు నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ హర్ష చౌదరి ఐఏఎస్‌ను రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కాగజ్‌నగర్ యూనిట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపి, పూల మొక్కలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు జయదేవ అబ్రహం, ఎం. శివప్రసాద్ నాయర్, ఫైనాన్స్ సెక్రటరీ అంకయ్య, ఎండి అన్వర్, సిహెచ్ రామయ్య, జిల్లా బాధ్యులు ఎం. సుభాష్, కె. పురుషోత్తం, సిహెచ్ ప్రసాద్, ఎం. రాజేశ్వర్, జాడి కేశవ్, శంకర్ లింగం, ముకుందం, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# కొమిర గ్రామంలో కాపర్ వైర్ చోరీ



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి ఓదెల సెప్టెంబర్ 23 ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో మంగళవారం రాత్రి రెండు గ్రామాలకు మంచినీళ్ల అందించే బావి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్ వైర్ అపహరణ గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి అందులోని విలువైన కాపర్ వైర్లను దొంగిలించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేయడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉదయాన్నే మంచినీటి మోటారు ఆన్ చేసేందుకు వచ్చిన గ్రామ పంప్ ఆపరేటర్ గమనించారు విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేసి, దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు

# మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు





**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ– పినపాక నియోజకవర్గం ప్రతినిధి– వల్లెపోగు రాము) కరకగూడెం సెప్టెంబర్ 23 :-** కుర్నాపల్లి గ్రామం YSR యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకో ఫ్రెండ్లీ మట్టి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతరావు ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. “గణనాథుడి సన్నిధిలో భక్తులకు అన్నం పెట్టడం ఎంతో పవిత్రమైన సేవ.అన్నదానం ద్వారా ఆకలి తీర్చడమే కాకుండా,మనలోని మానవత్వాన్ని చాటుకోవచ్చు. భక్తి ఉన్న చోట సేవాభావం ఉండాలి.. సేవ ఉన్న చోట దేవుడి ఆశీస్సులు ఉంటాయి” అని అన్నారు. “అన్నం పెట్టిన చేయి ఎప్పుడూ గొప్పదే..ఆకలి తీర్చిన మనసు ఎప్పుడూ పవిత్రమే” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమారం ఆర్కే గణేష్ మండలి లడ్డును డ్రా లో గెలుచుకున్న కాల్వ నరేష్




**పోరు తెలంగాణ, భీమారం, సెప్టెంబర్ 23 :** భీమారం మండలం కేంద్రంలోని ఆర్కే గణేష్ మండలి లో లడ్డు డ్రాను నిర్వహించగా గ్రామానికి చెందిన కాల్వ నరేష్ డ్రా లి లడ్డూను గెలుచుకున్నాడు. నవరాత్రులు పూజలు అందుకున్న గణపతి లడ్డు తనకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నాడు. ఆ గణేష్ ఆశీస్సులు వచ్చే సంవత్సరం వరకు అందరిపైనా ఉండాలని కోరాడు.

# ఎవరైనా స్పృహ కోల్పోతే, నీరు తాపుతున్నారా అయితే ప్రమాదాన్ని ఇంకా పెంచుతున్నట్టే




ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోతే, మనం వెంటనే చేసే పని వారి ముఖంపై నీళ్లు చల్లడం లేదా నోటి ద్వారా నీటిని తాగించడానికి ప్రయత్నించడం. అయితే, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనం చేసే ఈ చిన్న పొరపాటు కొన్నిసార్లు ప్రాణాంతకం కావచ్చు. ఒక వ్యక్తి స్పృహలో లేనప్పుడు వారి శరీరం సాధారణంగా స్పందించదు, ముఖ్యంగా మింగే సామర్థ్యం దెబ్బతింటుంది. అటువంటప్పుడు మనం ఇచ్చే నీరు ఆహార నాళానికి బదులు శ్వాస నాళం ద్వారా ఊపిరితిత్తుల్లోకి చేరే ప్రమాదం ఉంది. దీనివల్ల శ్వాస ఆడక రోగి పరిస్థితి మరింత విషమించవచ్చు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సరైన ప్రథమ చికిత్స ఎలా అందించాలో ఇక్కడ వివరంగా తెలుసుకోండి.

**నీరు ఎందుకు ఇవ్వకూడదు?**

వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు వారి శ్వాసకోశ వ్యవస్థ రక్షణ యంత్రాంగం సరిగ్గా పనిచేయదు. వారికి నీరు ఇస్తే, ఆ నీరు ఊపిరితిత్తులలో చిక్కుకుపోయి ఆస్పిరేషన్ (ూంజూఅతీఫ్అశీఅ) కు దారితీయవచ్చు. దీనివల్ల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ లేదా శ్వాస నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం వల్ల స్పృహ కోల్పోతే, వారికి గ్లూకోజ్ అవసరం ఉంటుంది కానీ నీళ్లు తాగించడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు, పైగా అది సమస్యను క్లిష్టతరం చేస్తుంది.

**స్పృహ కోల్పోతే ఏం చేయాలి?**

ఎవరైనా స్పృహ కోల్పోయినప్పుడు మొదటగా వారిని సురక్షితమైన చదునైన ప్రదేశంలో పడుకోబెట్టాలి. వారి చుట్టూ జనం గుమిగూడకుండా చూసి, గాలి ధారాళంగా అందేలా చూడాలి. రోగి శ్వాస తీసుకుంటున్నారో లేదో గమనించాలి. ఒకవేళ వాంతులు అవుతుంటే, అవి ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా వారిని పక్కకు (=వఴశీజవతీఎ జూశీంఙఅశీఅ) తిప్పి పడుకోబెట్టాలి. వారి బట్టలను వదులు చేసి, శరీరం చల్లబడకుండా చూడాలి. కొంత సమయం తర్వాత స్పృహ వచ్చినా వెంటనే నీళ్లు ఇవ్వకుండా, వారు పూర్తిగా కోలుకునే వరకు నిశితంగా గమనించాలి. ఒకవేళ వ్యక్తి పదే పదే స్పృహ తప్పుతుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తరలించాలి.

**అత్యవసర పరిస్థితుల్లో**

స్పృహ కోల్పోయిన వ్యక్తిలో శ్వాస లేకపోయినా లేదా నాడి అందకపోయినా, వెంటనే సీపీఆర్ ప్రారంభించడం చాలా ముఖ్యం. అంబులెన్స్ వచ్చేలోపు అందించే ఈ ప్రథమ చికిత్స రోగిని మృత్యుముఖం నుండి కాపాడగలదు. గుండెపోటు, పక్షవాతం లేదా తీవ్రమైన వడదెబ్బ కారణంగా కూడా స్పృహ తప్పవచ్చు కాబట్టి ప్రతి నిమిషం విలువైనదిగా భావించాలి. కంగారు పడకుండా అప్రమత్తంగా ఉండి వైద్య సహాయం అందేలా చూడటమే మన మొదటి బాధ్యత. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు తాగించాలనే ఆలోచన సహాయం కంటే హానికే ఎక్కువ అవకాశం ఇస్తుంది. సరైన ప్రథమ చికిత్స పద్ధతులు తెలుసుకోవడం ద్వారా మనం ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు. ఈ సమాచారం వైద్య నిపుణుల సలహాలు ఎమర్జెన్సీ ప్రోటోకాల్స్ ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా అత్యవసర పరిస్థితిలో వెంటనే 108 లేదా స్థానిక అంబులెన్స్ సేవలకు ఫోన్ చేయండి. మీకు సీపీఆర్ శిక్షణ లేకపోతే, ఫోన్ ద్వారా వైద్య నిపుణుల సూచనలు పాటిస్తూ సహాయం అందించండి. రోగి పరిస్థితిని బట్టి చికిత్స మారుతుంటుంది, కాబట్టి నిపుణుల పర్యవేక్షణ అత్యవసరం.

# నిద్రలో నోటితో శ్వాస తీసుకుంటున్నారా దాని వల్ల కలిగే నష్టాలేంటో తెలిస్తే షాకవుతారు



సాధారణంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల నోటిలో తేమ సమతుల్యంగా ఉంటుంది. కానీ నోటి ద్వారా శ్వాస తీసుకున్నప్పుడు లాలాజలం ఆవిరైపోయి నోరు పొడిబారిపోతుంది. దీనివల్ల దంతాలపై ఉండే రక్షణ పొర కరిగిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ పరిస్థితి పళ్ళను పుచ్చిపోయేలా చేయడమే కాకుండా ఇతర దంత సమస్యలకు దారితీస్తుంది. చాలా మందికి నిద్రలో తెలియకుండానే నోరు తెరిచి శ్వాస తీసుకునే అలవాటు ఉంటుంది. అయితే ఈ చిన్న అలవాటు మీ దంతాల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని మీకు తెలుసా?

# అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్వహణపై ఫిర్యాదు

లేఅవుట్, డీటీసీపీ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారంటూ ఆరోపణలు....

గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్న....

విద్యుత్ కనెక్షన్ మంజూరుపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** వాంకిడి మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ నిర్వహణపై మండల కేంద్రానికి చెందిన మండోకర్ అనిల్ గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫంక్షన్ హాల్‌కు అవసరమైన అనుమతులు, లేఅవుట్, డీటీసీపీ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారంటూ ఆరోపిస్తూ గ్రామపంచాయతీ సర్పంచ్ సతీష్, కార్యదర్శి శివకుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

**గతంలో రెండుసార్లు నోటీసులు?**

సదరు ఫంక్షన్ హాల్ విషయంలో గతంలోనే గ్రామపంచాయతీ అధికారులు రెండుసార్లు నోటీసులు జారీ చేసినట్లు అనిల్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం లేదా నిర్వహణ ఉన్నట్లు గుర్తించి నోటీసులు ఇచ్చినట్లయితే, ఆ తర్వాత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారనే విషయం స్పష్టం చేయాలని కోరారు. నోటీసులు జారీ చేసినా ఫంక్షన్ హాల్ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లయితే, గ్రామపంచాయతీ అధికారులు ఎందుకు తదుపరి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

**అనుమతులు లేకపోతే విద్యుత్ మీటర్ ఎలా?**

ఫంక్షన్ హాల్‌కు అవసరమైన అనుమతులు లేవని తాము ఆరోపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ కనెక్షన్ మంజూరైన విధానంపైనా విచారణ జరపాలని అనిల్ కోరారు. విద్యుత్ మీటర్ మంజూరు సమయంలో ఏ పత్రాలు సమర్పించారు? సంబంధిత శాఖల అనుమతులు పరిశీలించారా? స్థానిక సంస్థ అనుమతులు ఉన్నాయా? అనే అంశాలను అధికారులు పరిశీలించాలని కోరారు. కేవలం విద్యుత్ కనెక్షన్ ఉండటం వల్ల భవన నిర్మాణానికి లేదా ఫంక్షన్ హాల్ నిర్వహణకు అన్ని అనుమతులు ఉన్నట్లుగా భావించరాదని, ప్రతి శాఖ పరిధిలోని నిబంధనలను అధికారులు పరిశీలించాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలి ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ నిర్మాణం, నిర్వహణకు సంబంధించి గ్రామపంచాయతీ రికార్డులు, లేఅవుట్ అనుమతులు, డీటీసీపీకి సంబంధించిన పత్రాలు, నిర్మాణ అనుమతులు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలని అనిల్ కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం లేదా నిర్వహణ జరుగుతున్నట్లు అధికారుల విచారణలో తేలితే సంబంధిత బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రజలకు సమాధానం చెప్పాలి**

గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు ఫంక్షన్ హాల్‌పై తీసుకున్న చర్యలేమిటో గ్రామపంచాయతీ అధికారులు ప్రజలకు తెలియజేయాలని అనిల్ కోరారు. నోటీసుల అనంతరం సమస్య పరిష్కరించబడిందా? అనుమతులు పొందారా? లేకపోతే తదుపరి చర్యలు ఎందుకు తీసుకోలేదు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జాతీయ రహదారి పక్కన ఫంక్షన్ హాల్ నిర్వహణకు సంబంధించి రహదారి భద్రత, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు, పార్కింగ్, ప్రజల భద్రత తదితర అంశాలను కూడా సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరారు. ఫంక్షన్ హాల్‌కు వచ్చే వాహనాల కారణంగా జాతీయ రహదారిపై ఎలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయో కూడా అధికారులు పరిశీలించాలని పేర్కొన్నారు.

**ఫంక్షన్ హాల్‌ను ఎప్పుడు తొలగిస్తారు?**

అనుమతులు లేవని అధికారులు నిర్ధారిస్తే, గతంలో ఇచ్చిన నోటీసుల ఆధారంగా తదుపరి చర్యలు ఎప్పుడు చేపడతారో స్పష్టం చేయాలని అనిల్ ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం ఉన్నట్లయితే దానిని తొలగించే చర్యలు ఎప్పుడు చేపడతారో గ్రామపంచాయతీ అధికారులు వెల్లడించాలని కోరారు. నోటీసులు ఇచ్చి కాలం గడుస్తున్నా చర్యలు లేకపోవడంతో ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై గ్రామపంచాయతీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని అనిల్ కోరారు. అలాగే అవసరమైతే డీటీసీపీ, విద్యుత్, రెవెన్యూ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పూర్తి స్థాయి పరిశీలన చేపట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఫంక్షన్ హాల్‌కు సంబంధించిన అనుమతులు, విద్యుత్ కనెక్షన్ మంజూరు విధానం, గతంలో జారీ చేసిన నోటీసులపై అధికారిక రికార్డులు మరియు ఫంక్షన్ హాల్ నిర్వాహకుల వివరణ వెలువడిన తర్వాతే పూర్తి వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# సిర్పూర్ పేపర్ మిల్లులో వెంటనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి

127 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి మాజీ ఎంపీ డా. మిడియం బాబురావు సంఘీభావం....




**పోరు తెలంగాణ సెప్టెంబర్ 23:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, మిల్లు ప్రధాన గేట్ ముందు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జె ఎ సి) ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 127వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీ డా. మిడియం బాబురావు దీక్షా శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు ఎన్నికలు నిర్వహించడం ద్వారా కార్మికులు తమకు నచ్చిన కార్మిక సంఘాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నో రోజులుగా కార్మికులు శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల డా. మిడియం బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సమక్షంలో గతంలో జరిగిన చర్చల ప్రకారం వెంటనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజాప్రతినిధులను కోరారు. కార్మికుల ప్రజాస్వామ్య హక్కైన గుర్తింపు ఎన్నికలను ఇకపై ఆలస్యం చేయకుండా, తక్షణమే ఎన్నికల తేదీని ప్రకటించాలని సిర్పూర్ పేపర్ మిల్లు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఎస్ పి ఎం లో వెంటనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి” అనే ప్రధాన డిమాండ్‌తో తమ ఉద్యమాన్ని మరింత కొనసాగిస్తామని జె ఎ సి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కూశన రాజన్న, ఉపాధ్యక్షులు ముంజం శ్రీనివాస్, షబ్బీర్, జె ఎ సి కో-కన్వీనర్ రాజా మొగిలి, జె ఎ సి నాయకులు రాజేష్ యాదవ్, ఏకేసింగ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయాన్నే కాఫీ, టీకి బదులు మజ్జిగ తాగి చూడండి మీ ఆరోగ్యానికి తిరుగుండదు!







మనలో చాలా మందికి బెడ్ టీ తాగనిదే రోజు గడవదు. ఉదయం లేవగానే టీ లేదా కాఫీ కడుపులో పడకపోతే, ఏ పనీ సాగదు కొందరికి. కానీ దీనివల్ల ఎసిడిటీ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో కెఫీన్ తీసుకోవడం కంటే సహజ సిద్ధమైన మజ్జిగ తీసుకోవడం వల్ల శరీరానికి అమృతం లాంటి లాభాలు కలుగుతాయి. ఉదయాన్నే టీ లేదా కాఫీకి బదులుగా ఖాళీ కడుపుతో మజ్జిగ (దీబ్‌వతీఎఅశ్రీని) తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకోండి. జీర్ణక్రియకు అమృతం: ఖాళీ కడుపుతో గ్లాసు మజ్జిగ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ కడుపులోని మంచి బ్యాక్టీరియాను పెంచి, మలబద్ధకం, గ్యాస్ సమస్యలను దూరం చేస్తాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే దీనిని తాగడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియకు అమృతం: ఖాళీ కడుపుతో గ్లాసు మజ్జిగ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ కడుపులోని మంచి బ్యాక్టీరియాను పెంచి, మలబద్ధకం, గ్యాస్ సమస్యలను దూరం చేస్తాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే దీనిని తాగడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. శరీరానికి చల్లదనం: వేసవి కాలంలో శరీరం త్వరగా వేడెక్కుతుంది. మజ్జిగ ఒక సహజ సిద్ధమైన కూలెంట్‌లా పనిచేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత పరగడుపున మజ్జిగ లేదా నీళ్లు తాగడం శరీరానికి మంచిది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. తాజాగా అనిపించేలా చేస్తుంది. శరీరానికి చల్లదనం: వేసవి కాలంలో శరీరం త్వరగా వేడెక్కుతుంది. మజ్జిగ ఒక సహజ సిద్ధమైన కూలెంట్‌లా పనిచేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత పరగడుపున మజ్జిగ లేదా నీళ్లు తాగడం శరీరానికి మంచిది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. తాజాగా అనిపించేలా చేస్తుంది. ఎముకల బలం: ఇందులో క్యాల్షియం, విటమిన్ బి12, పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. పాలు తాగడానికి ఇష్టపడని వారు మజ్జిగ తీసుకోవడం ద్వారా ఎముకల సాంద్రతను పెంచుకోవచ్చు. ఇది దంతాల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మీరు సన్నగా ఉన్నారు కాబట్టి మజ్జిగ తాగడం చాలా మంచిది. ఎందుకంటే మజ్జిగలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మీకు మంచి శక్తిని ఇస్తుంది. ఎముకల బలం: ఇందులో క్యాల్షియం, విటమిన్ బి12, పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. పాలు తాగడానికి ఇష్టపడని వారు మజ్జిగ తీసుకోవడం ద్వారా ఎముకల సాంద్రతను పెంచుకోవచ్చు. ఇది దంతాల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మీరు సన్నగా ఉన్నారు కాబట్టి మజ్జిగ తాగడం చాలా మంచిది. ఎందుకంటే మజ్జిగలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మీకు మంచి శక్తిని ఇస్తుంది. బరువు తగ్గడానికి సహకారం: మజ్జిగలో క్యాలరీలు చాలా తక్కువ, పోషకాలు ఎక్కువ. ఇది తాగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీనివల్ల మీరు అనవసరమైన స్నాక్స్ తీసుకోకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గడం సులభమవుతుంది. మజ్జిగ అనేది పెరుగు నుండి తయారు చేయబడిన, నీటి శాతం అధికంగా ఉండే ఒక ప్రోబయోటిక్ ఆహారం. పాలలో ఉండే అన్ని పోషకాలు మజ్జిగలో ఉంటాయి. బరువు తగ్గడానికి సహకారం: మజ్జిగలో క్యాలరీలు చాలా తక్కువ, పోషకాలు ఎక్కువ. ఇది తాగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీనివల్ల మీరు అనవసరమైన స్నాక్స్ తీసుకోకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గడం సులభమవుతుంది. మజ్జిగ అనేది పెరుగు నుండి తయారు చేయబడిన, నీటి శాతం అధికంగా ఉండే ఒక ప్రోబయోటిక్ ఆహారం. పాలలో ఉండే అన్ని పోషకాలు మజ్జిగలో ఉంటాయి. చర్మ సౌందర్యం: ఇది శరీరంలోని విషతుల్యాలను (ూశీఞఅం) బయటకు పంపి, చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మజ్జిగలోని విటమిన్లు, ప్రోటీన్లు చర్మాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తాయి. క్రమం తప్పకుండా మజ్జిగ తాగే వారిలో చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ముడతలు తగ్గుతాయి. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, సైంధవ లవణం లేదా అల్లం కలిపి తీసుకుంటే దాని రుచి, గుణాలు మరింత పెరుగుతాయి. రేపటి నుండి మీ రోజును ఒక గ్లాసు మజ్జిగతో ప్రారంభించి మార్పును మీరే గమనించండి. చర్మ సౌందర్యం: ఇది శరీరంలోని విషతుల్యాలను (ూశీఞఅం) బయటకు పంపి, చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మజ్జిగలోని విటమిన్లు, ప్రోటీన్లు చర్మాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తాయి. క్రమం తప్పకుండా మజ్జిగ తాగే వారిలో చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ముడతలు తగ్గుతాయి. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, సైంధవ లవణం లేదా అల్లం కలిపి తీసుకుంటే దాని రుచి, గుణాలు మరింత పెరుగుతాయి. రేపటి నుండి మీ రోజును ఒక గ్లాసు మజ్జిగతో ప్రారంభించి మార్పును మీరే గమనించండి.

# మీరు చేసే ఈ చిన్న తప్పులు మీ దంతాలకు శాపంగా మారుతున్నాయని తెలుసా



దంతాల మీద ఉండే తెల్లటి పొర ఎనామెల్ మన పళ్లకు రక్షణ కవచంలా పనిచేస్తుంది. అయితే ఇటీవలి కాలంలో భారతీయులలో ఈ పొర వేగంగా క్షీణిస్తోందని దంత వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వృద్ధాప్యం వల్ల మాత్రమే కాకుండా, మనం నిత్యం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా పళ్ళు బలహీనంగా మారుతున్నాయని, తద్వారా తీవ్రమైన సెన్సిటివిటీ సమస్యలు తలెత్తుతున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**దైనందిన అలవాట్లు:** చాలామంది పళ్ళు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో దంతాలను చాలా వేగంగా, గట్టిగా రుద్దుతుంటారు. ముఖ్యంగా గట్టి బ్రిజిల్స్ ఉన్న బ్రష్‌లను వాడటం వల్ల పళ్ళపై ఉండే సహజమైన ఎనామెల్ పొర క్రమంగా అరిగిపోతుంది. దీనివల్ల పళ్ళు సెన్సిటివిటీకి గురై, చల్లని లేదా వేడి పదార్థాలు తీసుకున్నప్పుడు తీవ్రమైన నొప్పి వస్తుంది. మరోవైపు నేటి ఆధునిక ఆహారపు అలవాట్లు కూడా దంతాలకు ముప్పుగా మారాయి. అలాగే శరీరంలో తగినంత నీరు లేకపోవడం వల్ల లాలాజలం ఉత్పత్తి తగ్గి, నోటిలోని ఆమ్లాలు దంతాలను మరింతగా దెబ్బతీస్తాయి. లాలాజలం అనేది దంతాలకు సహజమైన రక్షణను అందిస్తుంది, కాబట్టి రోజంతా తగినంత నీరు తాగడం చాలా అవసరం.

**కృత్రిమ పద్ధతులు:** తెల్లని చిరునవ్వు కోసం సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందిన నిమ్మరసం, బేకింగ్ సోడా లేదా బొగ్గు వంటి ఇంటి చిట్కాలను పాటించడం దంతాల పాలిట శాపంగా మారుతోంది. ఇవి తాత్కాలికంగా పళ్ళను తెల్లగా చేసినప్పటికీ, వాటిలోని ఘాటైన పదార్థాలు ఎనామెల్‌ను శాశ్వతంగా తొలగిస్తాయి. ఒక్కసారి ఎనామెల్ పొర పోతే అది మళ్ళీ తిరిగి రాదు. అందుకే సాధారణ టూత్‌పేస్టుల కంటే దంతాల ఎనామెల్‌ను రక్షించే ప్రత్యేకమైన పేస్టులను వాడటం మంచిది. ఇవి కాకుండా ఆమ్లాల దాడి నుండి రక్షిస్తాయి. దంతవైద్యుల సలహాతో సరైన పద్ధతులను పాటించడం వల్ల మాత్రమే మన చిరునవ్వుతో పాటు దంతాల ఆరోగ్యాన్ని పదికాలాల పాటు కాపాడుకోగలం.

# భారతదేశంతో జత కట్టిన అమెరికా.. గ్లోబల్ హబ్‌గా భారత్..!



భారతదేశం - అమెరికా నేతృత్వంలోని పాక్స్ సిలికా కూటమిలో చేరింది. సెమీకండక్టర్లు (చిప్స్), కృత్రిమ మేధస్సు (AI) వంటి కీలకమైన ఖనిజాల కోసం ప్రపంచ సరఫరా గొలుసును భద్రపరచడానికి, బలోపేతం చేయడానికి ఈ కూటమిని రూపొందించారు. అమెరికా డిసెంబర్ 2025లో పాక్స్ సిలికాను ప్రారంభించింది. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సమక్షంలో చారిత్రాత్మక భారత్ -- అమెరికా ఒప్పందంపై సంతకం చేశారు. శుక్రవారం (ఫిబ్రవరి 20, 2026)న భారతదేశం -- అమెరికా నేతృత్వంలోని పాక్స్ సిలికా కూటమిలో చేరింది. సెమీకండక్టర్లు (చిప్స్), కృత్రిమ మేధస్సు (AI) వంటి కీలకమైన ఖనిజాల కోసం ప్రపంచ సరఫరా గొలుసును భద్రపరచడానికి, బలోపేతం చేయడానికి ఈ కూటమిని రూపొందించారు. అమెరికా డిసెంబర్ 2025లో పాక్స్ సిలికాను ప్రారంభించింది. పాక్స్ సిలికా అనే పేరుకు ఒక ప్రత్యేకత ఉంది. పాక్స్ అంటే శాంతి, స్థిరత్వం అని అర్థం, అయితే సిలికా అంటే సిలికాన్, ఇది ఆధునిక కంప్యూటర్ చిప్‌లకు కీలకమైన ముడి పదార్థం. ఈ కూటమి సాంకేతిక స్థిరత్వం, సురక్షితమైన డిజిటల్ భవిష్యత్తు వైపు ఒక కీలకమైన అడుగును సూచిస్తుంది. సెమీకండక్టర్లు, AI సంబంధిత కీలకమైన ఖనిజాల సరఫరా గొలుసులను మరింత సురక్షితంగా చేయడం దీని లక్ష్యం. జూ౦×ణ-19 మహమ్మారి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల తరువాత, చిప్స్, సాంకేతిక పరికరాల సరఫరా ఎంపిక చేసిన కొన్ని దేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుంది. చైనా సాంకేతిక ఆధిపత్యాన్ని తగ్గించడానికి ఈ కూటమి ఏర్పడిందని అధికారికంగా ప్రకటించనప్పటికీ, విశ్లేషకులు ఇదే దాని లక్ష్యం అని భావిస్తున్నారు. ప్రపంచ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో చైనా ప్రధాన పాత్ర పోషించింది. అందువల్ల రష్యాకు బదులుగా భారతదేశం ఈ రంగంలో కొత్త రాజుగా ఉద్భవించవచ్చు. పాక్స్ సిలికా అలయన్స్ అనేది మిత్రదేశాల మధ్య విశ్వసనీయ నెట్‌వర్క్‌ను సృష్టించే ప్రయత్నం. తద్వారా కీలకమైన సాంకేతిక వనరులు, ముడి పదార్థాల సరఫరా కోసం ఏదైనా ఒక దేశంపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఈ చొరవ అమెరికా ఇండో-పసిఫిక్ వ్యూహం, సాంకేతికత ఆధారిత భాగస్వామ్య నమూనాలో ఒక భాగంగా పరిగణించడం జరుగుతుంది. అమెరికా నేతృత్వంలోని ఈ సంకీర్ణంలో ఇప్పటికే జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, సింగపూర్, ఇజ్రాయెల్, ఖఖ, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు ఉన్నాయి. ఈ దేశాలన్నీ సాంకేతిక ఆవిష్కరణలు, చిప్ ఉత్పత్తి, పరిశోధన వంటి కీలకమైన ఖనిజ వనరులలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. భారతదేశం చేరిక ఈ సమూహాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఎందుకంటే ఇది వేగంగా ప్రముఖ డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచ సాంకేతిక కేంద్రంగా స్థిరపడుతుంది. ఈ గ్రూపులో చేరడానికి భారతదేశాన్ని ఇటీవల ఆహ్వానించారు. ఇది భారతదేశ సెమీకండక్టర్ మిషన్, ాా× రంగానికి ఒక ప్రధాన అవకాశంగా పరిగణిస్తున్నారు. సెమీకండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ఇప్పటికే వివిధ విధానాలను అమలు చేసింది. పాక్స్ సిలికా అలయన్స్‌లో చేరడం వల్ల భారతదేశానికి సాంకేతిక సహకారం, పెట్టుబడి, పరిశోధన భాగస్వామ్యాలు, సరఫరా గొలుసు డిమాండ్ కోసం కొత్త అవకాశాలు లభిస్తాయి.

# 6 నెలల గరిష్ఠానికి క్రూడ్ ఆయిల్ ధరలు..! పెరుగుదలకు కారణాలు ఇవే!




అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలతో ముడి చమురు ధరలు ఆరు నెలల గరిష్ట స్థాయికి చేరాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. సరఫరా అంతరాయాలు, హోర్ముజ్ జలసంధి లో సైనిక విన్యాసాలు ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు దాదాపు ఆరు నెలల గరిష్ట స్థాయికి పెరిగాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. సరఫరా అంతరాయాల గురించి పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉన్నారు. ఫిబ్రవరి 20న, వీజశలో మార్చి గడువు ముగిసిన ముడి చమురు ధర ప్రారంభ లాభం తర్వాత బ్యారెల్‌కు దాదాపు రూ.6,050 వద్ద స్థిరంగా ట్రేడవుతోంది. ఇంతలో ప్రపంచ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు 71.99 డాలర్లకి చేరుకుంది, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (ఔ×) దాదాపు 67.05 డాలర్లకి చేరుకుంది. ఈ వారం బ్రెంట్ దాదాపు 6 శాతం, ఔ× 5 శాతం కంటే ఎక్కువ లాభపడింది. 1015 రోజుల్లోగా అణు ఒప్పందంపై చర్చలు జరపాలని ఇరాన్ పై ఒత్తిడి తెస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన అల్టిమేటం ఈ పెరుగుదలకు ప్రధాన కారణం. మధ్యప్రాచ్యంలో అమెరికా తన సైనిక ఉనికిని కూడా పెంచింది, ఇది దీర్ఘకాలిక సంఘర్షణకు అవకాశం పెంచింది. అదనంగా హోర్ముజ్ జలసంధిలో ఇరాన్, రష్యా సంయుక్త నావికా విన్యాసాలు, నిలిచిపోయిన అణు చర్చలు రిస్క్ ప్రీమియంలను పెంచాయి. ఈ సముద్ర మార్గం ప్రపంచంలోని చమురు సరఫరాలో దాదాపు 20 శాతానికి కీలకమైనది. ఇంతలో నిలిచిపోయిన రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలు సరఫరా అంతరాయాల గురించి కూడా ఆందోళనలను లేవనెత్తుతున్నాయి. అమెరికా, చైనాలలో ముడి చమురు నిల్వలు తగ్గుముఖం పడుతుండటంతో మార్కెట్ బిగుతుగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు, అయితే OPEC+ ఉత్పత్తిని పెంచాలని యోచిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. అయినప్పటికీ భౌగోళిక రాజకీయ నష్టాలు ధరలకు మద్దతు ఇస్తున్నాయి. ాావీజా సెక్యూరిటీస్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. WTI 55 డాలర్ల నుండి బలమైన రికవరీని సాధించింది. ప్రస్తుతం మార్కెట్ బుల్లిష్ ట్రెండ్‌లో ఉంది, కానీ అస్థిరత కొనసాగవచ్చు.

# పతంజలికి భారీ లాభాలు.. ధనవంతులైన పెట్టుబడిదారులు.. విదేశీ కంపెనీలకు గట్టి పోటీ




రోజువారీ వినియోగ ఉత్పత్తులలో విదేశీ బ్రాండ్లు ఇప్పుడు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నాయి. భారతదేశ దంత సంరక్షణ విభాగంలో సగానికి పైగా పతంజలి కోల్‌గేట్‌ను అధిగమించిందని స్వామి రామ్‌దేవ్ స్పష్టం చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలలో పతంజలి దేశంలో తిరుగులేని నంబర్ వన్ బ్రాండ్‌గా అవతరిస్తుందని ఆయన పేర్కొన్నారు.. FMCG దిగ్గజం పతంజలి ఫుడ్స్ డిసెంబర్ త్రైమాసికంలో చారిత్రాత్మక, ఆకట్టుకునే పనితీరును కనబరిచింది. ఇటీవల విడుదలైన ఫలితాల ప్రకారం, కంపెనీ మొత్తం ఆదాయం రూ.10,000 కోట్లను అధిగమించింది. ఇది 16.5 శాతం బలమైన పెరుగుదల. ఇది ఏ త్రైమాసికానికైనా అత్యధిక స్థాయి. లాభాలు కూడా 60 శాతం భారీగా పెరిగాయి. వినియోగ వస్తువుల మార్కెట్‌లో పతంజలి మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఖీవీజ+ వ్యాపారం 30 శాతానికి పైగా దోహదపడింది. ఇది దాని వ్యాపార నమూనాలో గణనీయమైన సానుకూల మార్పును ప్రతిబింబిస్తుంది. గృహ, వ్యక్తిగత సంరక్షణ వ్యాపారం కూడా రూ.628 కోట్ల ఆదాయాలను, సుమారు 25 శాతం మార్జిన్‌లను నమోదు చేసింది.

**లక్ష్యం రూ. లక్ష కోట్ల మార్కెట్ క్యాప్:**

పతంజలి భవిష్యత్తు వ్యూహాల గురించి చర్చిస్తూ, స్వామి రాందేవ్ కంపెనీ ప్రస్తుత మార్కెట్ క్యాప్ సుమారు రూ.57,000 కోట్లు అని పేర్కొన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో రూ.1 లక్ష కోట్లకు చేరుకోవాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతేకాకుండా అదే సమయంలో కంపెనీ మొత్తం టర్నోవర్‌ను రూ.1 లక్ష కోట్లకు పెంచాలని కూడా లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ మార్కెట్లో తన పట్టును బలోపేతం చేసుకోవడం, పతంజలిని ప్రపంచంలోనే అతిపెద్ద స్వదేశీ ఖీవీజ+ కంపెనీగా మార్చడం ఈ కంపెనీ ప్రాథమిక లక్ష్యం. లాభదాయకతకు సంబంధించి రాబోయే మూడు సంవత్సరాలలో ఐదు వేల కోట్ల రూపాయల జుదీ×ణాని చేరుకోవాలనే దృఢమైన ప్రణాళిక ఉంది. తినదగిన నూనె సరఫరాను మెరుగుపరచడానికి తాటి తోటలను అరవై వేల హెక్టార్ల నుండి 1.10 లక్షల హెక్టార్లకు విస్తరించారు.

**విదేశీ కంపెనీలకు గట్టి పోటీ:**

రోజువారీ వినియోగ ఉత్పత్తులలో విదేశీ బ్రాండ్లు ఇప్పుడు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నాయి. భారతదేశ దంత సంరక్షణ విభాగంలో సగానికి పైగా పతంజలి కోల్‌గేట్‌ను అధిగమించిందని స్వామి రామ్‌దేవ్ స్పష్టం చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలలో పతంజలి దేశంలో తిరుగులేని నంబర్ వన్ బ్రాండ్‌గా అవతరిస్తుందని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో ప్రభుత్వం దంత, జుట్టు సంరక్షణ వంటి ముఖ్యమైన ఉత్పత్తులపై +ూ రేటును 18 శాతం నుండి కేవలం 5 శాతానికి తగ్గించింది. ఈ గణనీయమైన పన్ను ఉపశమనం నుండి పతంజలి ప్రత్యక్షంగా ప్రయోజనం పొందింది. ఇది గత 30 సంవత్సరాలలో దాని ఉత్తమ పనితీరుకు దారితీసింది. గృహ, వ్యక్తిగత సంరక్షణ విభాగంలో కంపెనీ లాభాల మార్జిన్లు కూడా స్థిరంగా బలమైన స్థాయిలను కొనసాగించాయి.

**పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడి:**

స్టాక్ మార్కెట్ పై పెట్టుబడిదారుల విశ్వాసం. పతంజలి ఫుడ్స్ దీర్ఘకాలికంగా అద్భుతమైన రాబడితో పెట్టుబడిదారులను సంపన్నం చేసింది. నేడు స్టాక్ రూ.531 వద్ద ముగిసింది. గత నెలలో స్టాక్ 5.93% లాభపడింది. అయితే పదేళ్ల కాలంలో ఇది అద్భుతమైన 6750% లాభాన్ని ఆర్జించింది.

# కొత్త రకం స్కామ్.. ఐటీ రిటర్న్స్ ఆలస్యమంటూ దోచేస్తున్నారు! ముఖ్యంగా..

పన్ను వాపసులలో జాప్యం కారణంగా మోసగాళ్లు నకిలీ సందేశాలు, కాల్స్‌తో ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులుగా నటిస్తూ ాూ, బ్యాంక్ వివరాలను డిమాండ్ చేస్తున్నారు. ఎటువంటి తెలియని లింక్‌లపై క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని ఐటీ శాఖ హెచ్చరించింది. వాపసులలో జాప్యం జరుగుతుందనే నివేదికల మధ్య మోసగాళ్ళు ఇప్పుడు నకిలీ సందేశాలు, ఇమెయిల్‌లు, కాల్‌ల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులుగా నటిస్తూ ఈ వ్యక్తులు పన్ను చెల్లింపుదారుల నుండి ాూలు, బ్యాంక్ వివరాలను డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో, ఆదాయపు పన్ను శాఖ ప్రజలు తెలియని లింక్‌లపై క్లిక్ చేయవద్దని లేదా వారి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని హెచ్చరించింది. నకిలీ సందేశాలు తరచుగా చిన్న స్పెల్లింగ్ తప్పులను కలిగి ఉంటాయని, నిజమైన వెబ్‌సైట్‌ల వలె కనిపించే నకిలీ లింక్‌లను అందిస్తాయని ఆ శాఖ వివరించింది. వీటిపై క్లిక్ చేయడం వలన గుర్తింపు దొంగతనం, బ్యాంక్ మోసం లేదా వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం జరిగే అవకాశం ఉంది. పన్నుకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్ ఊఊఊ.అఅఎశీఎమ్ఞఇ.స్త్రశీజ.అఅలో మాత్రమే తనిఖీ చేయాలని ఆ శాఖ స్పష్టంగా పేర్కొంది. ఇమెయిల్, ాామీ లేదా సోషల్ మీడియా ద్వారా వచ్చే రీఫండ్ అప్‌డేట్ లింక్‌లను నమ్మవద్దు. స్కామర్లు మీ రీఫండ్ నిలిచిపోయిందని, మీ రిటర్న్ అసంపూర్ణంగా ఉందని లేదా తక్షణ ధృవీకరణ అవసరమని పేర్కొంటూ సందేశాలను పంపుతారు. సందేశాలు తరచుగా "ఎమర్జెన్సీ రియాక్షన్ నీడ్" "రిఫండ్ పెండింగ్" లేదా "జరిమానా విధించబడుతుంది" వంటి బెదిరింపు పదాలను ఉపయోగిస్తారు. ఒక వ్యక్తి లింక్‌పై క్లిక్ చేసిన తర్వాత, వారు వారి పాన్ నంబర్, బ్యాంక్ వివరాలు, ాూని అడిగే నకిలీ వెబ్‌సైట్‌కు మళ్లిస్తారు.




**ఎలా ఫిర్యాదు చేయాలి?**

పాస్‌వర్డ్ లేదా బ్యాంక్ వివరాలను ఎప్పుడూ పంచుకోవద్దు.

అధికారిక పోర్టల్‌లో మాత్రమే అన్ని సమాచారాన్ని తనిఖీ చేయండి.

మీకు ఏదైనా అనుమానాస్పద సందేశం వస్తే, దానిని webmanager@incometax.gov.in కు నివేదించండి.

అలాగే incident@cert-in.org.in కు కాపీని పంపండి.

సహాయం కోసం, హెల్ప్‌లైన్ నంబర్ 1800 103 0025 లేదా 080-46122000 ని సంప్రదించండి.

మీ ఇ-ఫైలింగ్ ఖాతా హ్యాక్ చేయబడిందని మీరు భావిస్తే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ సెల్‌కు ఫిర్యాదు చేయండి. https://cybercrime.gov.in లో ఆన్‌లైన్‌లో FIR దాఖలు చేయండి.

# ఈపీఎఫ్‌వో ఉద్యోగులకు అలర్ట్.. అప్డేట్ రూల్స్ అన్నీ ఛేంజ్.. కొత్త మార్పులు ఇవే..




ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు భారీ శుభవార్త. ఇక నుంచి మీ పీఎఫ్ అకౌంట్లోని వివరాలను ఈజీగా అప్‌డేట్ చేసుకోవచ్చు. కొన్ని వివరాలు అప్డేట్ చేసుకోవడానికి ఎలాంటి డాక్యుమెంట్స్ కూడా అవసరం ఉండదు. ఈ మేరకు ఈపీఎఫ్‌వో తాజాగా నిర్ణయం తీసుకుంది. ఆ విరరాలు ఇలా..ఉద్యోగుల భవిష్య నిధి పథకం(ఈపీఎఫ్‌వో) ఎప్పుడూ ఏవోక రూల్స్ మారుస్తూ ఉంటుంది. ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చేలా ఎప్పటికప్పుడు నిబంధనల్లో మార్పులు తెస్తూ ఉంటుంది. మరింత సులభతరం, పాదర్శకతతో సేవలు అందించేందుకు కొత్త రూల్స్ తీసుకొస్తూ ఉంటుంది. తాజాగా ఈపీఎఫ్ ఖాతాలో వ్యక్తిగత వివరాలు అప్డేట్‌కు సంబంధించి పలు మార్పులు చేస్తోంది. పేరు, లింగం, తండ్రి పేరు, పుట్టిన తేదీ, నేషనాలిటీ వంటి వివరాలు మార్చుకునే ప్రక్రియను మిరింత ఈజీ చేసింది. వీటిని మార్చుకోవాలంటే ఏం చేయాలి? ఎలాంటి పత్రాలు సమర్పించాలి? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.

**వీటిని అప్డేట్ చేసుకోవచ్చు**

పేరు, తండ్రి లేదా తల్లి పేరు, డేట్ ఆఫ్ బర్త్, మ్యారేజ్ వివరాలు, నేషనాలిటీ, ఉద్యోగంలో చేరిన తేదీ, ఎగ్జిట్ అయిన తేదీ వివరాలను ఉద్యోగులు మార్చుకోవచ్చని ఈపీఎఫ్‌వో తాజాగా ఓ సర్క్యులర్ జారీ చేసింది. వీటిని ఖాతాదారులు ఆన్‌లైన్‌లో అవసరమైన ధృవీకరణ పత్రాలు అందించి మార్చుకోవచ్చని స్పష్టం చేసింది.

**నేషనాలిటీ మార్చుకోవడం ఎలా..?**

ఇక నుంచి ఈపీఎఫ్‌వో అకౌంట్లో నేషనాలిటీ తప్పుగా ఎంటర్ అయినా సులువుగా మార్చుకోవచ్చు. మీ యూఏఎన్ నెంబర్ అక్టోబర్ 1,2017 కంటే ముందే యాక్టివేట్ చేసి ఉండాలి. అలాగే ఈపీఎఫ్ అకౌంట్లో మీ ఆధార్ వివరాలు వెరిఫికేషన్ పూర్తయి ఉండాలి. ఈ రెండు పనులు చేసి ఉంటే మీరు జాతీయత, పేరు, తల్లిదండ్రుల పేర్లను సులువుగా మార్చుకోవచ్చు. ఇందుకోసం ఎలాంటి డాక్యుమెంట్స్ ఇవ్వాల్సిన అవసరం లేదు. మీరు అప్డేట్ చేశాక యాజమాన్యం ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఇక మీ ప్రొఫైల్‌లో జాతీయ కాలం ఖాళీగా ఉంటే వెంటనే సులభంగా అప్డేట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత భారత పౌరసత్వం నుంచి అంతర్జాతీయ పౌరసత్వం పొందినప్పుడు మాత్రమే నేషనాలిటీ మార్చుకోవడానికి వీలవుతుంది.

**అప్డేట్ చేసుకోకపోతే..**

మీ ఈపీఎఫ్‌వో ప్రొఫైల్‌లో వివరాలు తప్పుగా నమోదు అయి ఉంటే మీకు ఇబ్బందులు ఎదురవుతాయి. మీరు క్లెయిమ్ చేసుకునే సమయంలో సమస్యలు ఎదురవుతాయి. వివరాలు తప్పుగా ఉంటే క్లెయిమ్ రిజెక్ట్ అవుతుంది. అలాగే పెన్షన్ పెందాలనుకున్నప్పుడు కూడా సమస్యలు వచ్చే అవకాశముంది. అందువల్ల ఎప్పటికప్పుడు మీరు పీఎఫ్ అకౌంట్ ఓపెన్ చేసి వివరాలను చెక్ చేసుకుంటూ ఉండాలి. తప్పుగా ఉంటే మార్చుకోవడానికి వెంటనే రిక్వెస్ట్ పెట్టుకోవాలి. మీ యాజమాన్యం మీ వివరాలను ధృవీకరిస్తే సరిపోతుంది. ఇక బ్యాంక్ అకౌంట్ వంటి వివరాలను బ్యాంక్ ధృవీకరించాల్సి ఉంటుంది. ఇప్పుడు ఉద్యోగులు వివరాలను అప్డేట్ చేసుకునే ప్రక్రియ మరింత సులభతరం అయిందని చెప్పవచ్చు.

# బంగారం, వెండిని ఇలా కొన్నారంటే.. మీ సంపద 3 రెట్లు పెరిగినట్టే..!




బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో, స్మార్ట్ పెట్టుబడి పద్ధతులు అధిక లాభాలను ఆర్జించేందుకు దోహదపడతాయి. ఆభరణాలు, నాణేలు వంటి భౌతిక రూపాల కన్నా గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లు (జుఖీం) మెరుగైన ఎంపిక. తక్కువ ఖర్చు, సులభమైన కొనుగోలు-అమ్మకం, నిల్వ సమస్యలు లేకపోవడం, ాజుదీ× నియంత్రణ వంటి ప్రయోజనాలతో ఈటీఎఫ్‌లు అధిక రాబడికి సురక్షితమైన మార్గం. ఇటీవలి రోజుల్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే బెంబేలెత్తిపోయే పరిస్థితి నెలకొంది. కానీ, పెట్టుబడిదారులు మాత్రం ఇదే అదునుగా పసిడిపై భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. దీంతో ధరలు మరింతగా ఆకాశన్నంటుతున్నాయి. వెండి, గోల్డ్ ధరలు విపరీతంగా పెరుగుతున్న ఈ సమయంలో మీరు సరైన పెట్టుబడి పద్ధతిని ఎంచుకుంటే తక్కువ ఖర్చుతో పెద్ద లాభాలను ఆర్జించవచ్చని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సరైన పద్ధతిలో చేస్తే మీరు ఆదా చేసుకున్న డబ్బుపై ఊహించనంత లాభం పొందుతారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. సాధారణంగా బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టేవారు ఆభరణాలు, నాణేలు, బిస్కెట్లను ఎంచుకుంటారు. కానీ, ఇటీవల నిపుణులు బంగారం, వెండి జుఖీలు (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్) మెరుగైన, సులభమైన పెట్టుబడి ఎంపిక అని సూచిస్తున్నారు. జుఖీల ప్రధాన ప్రయోజనాలు తక్కువ ధర, సులభంగా కొనుగోలు చేయడం, అమ్మడం లేదంటే, నిల్వ చేయడంలో ఇబ్బంది లేకపోవడం. బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు మెకింగ్ చార్జీలు పెద్ద భారంగా మారుతుంది. అలాగే, అమ్మేయాలనుకుంటే.. మనం పెట్టిన పెట్టుబడి పూర్తిగా తిరిగి రాదు. దీని వలన ఆభరణాలు లాభదాయకమైన పెట్టుబడి కాదని నిపుణులు అంటున్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు బంగారం ధర 82 శాతం, వెండి ధర 175 శాతం పెరిగింది. జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ. 76,772 ఉండగా, డిసెంబర్ 26న రూ. 1,39,890కి చేరుకుంది. అదేవిధంగా, వెండి ధర కిలోకు రూ. 87,300 నుంచి రూ. 2,40,300కి పెరిగింది. జుఖీల ద్వారా పెట్టుబడి పెట్టడం వలన మీరు తీసుకున్న గోల్డ్ క్యారెట్ స్వచ్ఛత, తక్కువ కొనుగోలు చార్జీలు, అధిక ద్రవ్యత లభిస్తాయి. డీమ్యాట్ ఖాతా ద్వారా స్టాక్‌ల మాదిరిగానే జుఖీలను కొనుగోలు చేయవచ్చు లేదా విక్రయించవచ్చు, అవసరమైనప్పుడు నిధులను సులభంగా యాక్సెస్ చేయవచ్చు. డిజిటల్ గోల్డ్ కూడా ప్రజాదరణ పొందుతున్నప్పటికీ, ఇది సెబీ నియంత్రణలో ఉన్న ఉత్పత్తి కానందున కొన్ని నష్టాలు ఉన్నాయి. అందువల్ల, సెబీ నియంత్రణలో ఉన్న బంగారం, వెండి ఇటిఎఫ్‌ల ద్వారా పెట్టుబడి పెట్టడం సురక్షితమైన ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు.

# త్వరలో రైతులందరికీ అకౌంట్లోకి రూ.2 వేలు.. మీకు వస్తాయో..? రావో? ఇలా చెక్ చేసుకోండి..



దేశవ్యాప్తంగా రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఫిబ్రవరిలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనుంది. ఈ మేరకు రూ.2 వేలు రైతుల అకౌంట్లో నేరుగా జమ చేయనుంది. ఈ క్రమంలో మీకు అందుతాయో.. లేదో చెక్ చేసుకోవడం ఎలా అంటే.. దేశంలోని రైతులందరికీ త్వరలో కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించనుంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను త్వరలోనే రైతుల ఖాతాల్లోకి జమ చేసేందుకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరిలో పీఎం కిసాన్ నిధులను కేంద్రం రైతుల అకౌంట్లలో నేరుగా జమ చేయనుంది. ఇందుకోసం ప్రాసెస్ జరుగుతుండగా.. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగే స్వయంగా తన చేతుల మీదుగా పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నారు. ప్రతీ ఏడాది ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు రూ.6 వేల సహాయం అందిస్తోంది. వీటిని రూ.2 వేల చొప్పున మూడు విడతలుగా జమ చేస్తున్నారు. నాలుగు నెలలకు ఒకసారి రూ.2 వేల చొప్పున వీటిని విడుదల చేస్తూ వస్తోంది. 5 ఎకరాల్లోపు పోలం ఉన్న రైతులకు మాత్రమే ఈ పథకం ద్వారా లబ్ది చేకూర్చుతోంది ఫిబ్రవరిలో నిధులు విడుదల దాదాపు దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులు పీఎం కిసాన్ లబ్దిదారులుగా ఉన్నారు. 22వ విడత డబ్బులను ఫిబ్రవరిలో విడుదల చేసేందుకు ముహూర్తం ఫిక్స్ అయిన క్రమంలో లబ్దిదారులు మీకు పీఎం కిసాన్ నిధులు వస్తాయా.. లేదా అనేది ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చు. పీఎం కిసాన్ వెబ్ సైట్ లేదా యాప్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. ఒకవేళ మీకు రాకపోతే ఎందుకు రాలేదనే రీజన్ కూడా మీరు తెలుసుకోవచ్చు. ఇటీవల అనర్హులుగా తేలిన కొంతమంది రైతులను లబ్దిదారుల జాబితా నుంచి కేంద్ర ప్రభుత్వం తొలగించింది. మీ పేరు లబ్దిదారుల జాబితాలో ఉంటేనే నగదు జమ అవుతాయి మీకు డబ్బులు వస్తాయో..? రావో? చూసుకోవడమెలా.. వెబ్‌సైట్లోకి వెళ్లాలి -ఖఅశీష్ శీబతీ క్ష్ఛబం ఆప్షన్ ఎంచుకోవాలి -రిజిస్ట్రేషన్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి -ఆ తర్వాత సబ్మిట్ క్లిక్ చేయాలి -22వ ఇనాస్టాల్‌మెంట్ మీకు వస్తుందో రాదో అక్కడ తెలుసుకోవచ్చు. లబ్దిదారుల జాబితా చెక్ చేయాలంటే..?